Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

V A S BHASKAR
+91 9063233197
yas.bhaskar@yahoo.co.in
EPF
ESIC
LABOUR OFFICE
PSARA LICENCES
CLIENT AUDITS
SECURITY SERVICES
PAYROLL
SRIVASTASA ASSOCIATES

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 135 విశాఖపట్నం, 06 మార్చి 2024 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## విశాఖ లో సమీకృత ఆర్థిక శాఖ కార్యాలయ సొంత భవనాలు ప్రారంభం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రూ.25.30 కోట్ల వ్యయంతో నిర్మించిన ఇంటి గ్రేటెడ్ ఫైనాన్స్ భవన కాంప్లెక్స్ ను రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నుల, శాసన వ్యవహారాలు, నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ శాఖా మాత్యులు బుగ్గన రాజేంద్రనాథ్ మంగళవారం సాయంత్రం ప్రారంభించి, భవన సముదాయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ భవన సముదాయంలో ఆర్థిక శాఖకు సంబంధించిన అన్ని విభాగాలను తీసుకొని వచ్చే అవకాశం ఉందన్నారు. జిల్లా ట్రెజరీ శాఖ, పే అండ్ అకౌంటెంట్, ఆడిట్ విభాగం తదితర కార్యాలయాలను ఒకే కాంప్లెక్స్ లో ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు.

ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విశాఖ అభివృద్ధి ప్రణాళిక ప్రకటించారని, విశాఖ రానున్న కాలంలో పరిపాలన కేంద్రంగా మారనుందని, భారత్ లోనే విశాఖకు అన్ని ప్రాధాన్యతలు వున్న నగరంగా గుర్తింపు ఉందన్నారు. గడిచిన రెండేళ్లలో విశాఖలో అనే రకాల మౌలిక సదుపాయాలు ముఖ్యమంత్రి కల్పించారని తెలిపారు.

భవిత ద్వారా యువత లో నైపుణ్యత పెరుగుతుందని, పరిశ్రమలకు అనుగుణంగా నైపుణ్యత శిక్షణ ఇవ్వాలన్న

(మిగతా 2లో)

## విశాఖ ఆర్థికాభివృద్ధికి ముఖ్యమంత్రి హామీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర విభజన వల్ల పెనుసవాళ్లు మనకు ఎదురవుతున్నాయి. హైదరాబాద్ నగరాన్ని కోల్పోయాం. దీనివల్ల రాష్ట్రంమీద పెను ప్రభావం పడింది. ఏ రాష్ట్రమైనా ఆర్థికంగా పురోగమించాలంటే ఒక చోదకశక్తి అవసరం. ఉమ్మడి రాష్ట్రంలో అలాంటి ఆర్థిక చోదకశక్తి అయిన హైదరాబాద్ను మనం కోల్పోయాం.

ఆర్థిక ప్రగతి లక్ష్యాలను చేరుకోవడానికి ఒక వాహనం మాదిరిగా ప్రభుత్వ రంగ సంస్థలను భావించి... ఆరోజుల్లో కేంద్ర ప్రభుత్వం వాటిని విరివిగా ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగానే ఐడీపీఎల్, ఎన్ఎండీసీ, ఎన్ఎఫ్సీ, ఐఐసీటీ లాంటి సంస్థలు హైదరాబాద్లో స్థాపించబడ్డాయి. పెద్ద ఎత్తున పెట్టుబడులు హైదరాబాద్కు వచ్చాయి. దీంతో ఉమ్మడి రాష్ట్రంలోని ఏ ఇతర ప్రాంతంతో పోల్చుకున్నా హైదరాబాద్ బాగా అభివృద్ధి చెందింది. ఇలాంటి సంస్థలు వస్తే గనుక వెంటనే అభివృద్ధి పరంగా మంచి మార్పు కనిపిస్తుంది. ఆ ప్రాంతంలో మంచి జీతాలు లభిస్తున్న ఉద్యోగులు ఉంటారు. ఇది వలయం లా మారి మంచి సంస్థలు రావడం, తద్వారా మంచి ఆర్థిక ప్రగతి కని పిస్తుంది. తద్వారా నగరం బాగా విస్తరిస్తుంది.

ఉమ్మడి రాష్ట్రానికి కేటాయించిన ప్రభుత్వరంగ సంస్థల్లో 90శాతం సంస్థలు కేవలం హైదరాబాద్లోనే స్థాపించబడ్డాయి. దీనివల్ల ఉమ్మడి రాష్ట్రంలో ఇతర ప్రాంతాలతో పోలిస్తే హైదరాబాద్ శరవేగంగా అభివృద్ధి చెందింది. దురదృష్టవశాత్తూ ఉమ్మడి రాష్ట్రంలోని మిగతా ప్రాంతాల్లో అలా జరగలేదు.

ఆర్థిక రంగాన్ని ముందుకు నడిపే సేవారంగం జాతీయ స్థాయిలో చూస్తే జీఎస్డీపీలో 55శాతంకాగా, కానీ తెలంగాణలో సేవా రంగం దాదాపు 62.87శాతంగా ఉంది. కాని మన రాష్ట్రంలో సేవారంగం వాటా కేవలం 40శాతం మాత్రమే. తెలంగాణలో సేవా రంగానికి సంబంధించి అత్యధిక వాటా హైదరాబాద్నుంచే వస్తోంది. అలాంటి పరిస్థితి ఇప్పుడు ఆంధ్రప్రదేశ్లో రావాల్సి ఉంది.

అప్పుడే ఆంధ్రప్రదేశ్ ఎకానమీ పెరుగుతుంది. తయారీ రంగంలో జాతీయ స్థాయితో పోలిస్తే జీఎస్డీపీలో సమాన స్థాయిలో ఉన్నప్పటికీ సేవా రంగం విషయంలో గణనీయ ప్రగతి చోటుచేసుకోవాల్సిన అవసరం ఉంది. వ్యవసాయరంగంతో పోలిస్తే సేవా రంగంలో మంచి వృద్ధిరేటు సాధ్యం అవుతుంది. దీన్ని దృష్టిలో ఉంచుకోవాల్సిన అవసరం ఉంది. సర్వీసు రంగం బాగా పెరగాల్సిన అవసరం ఏ రాష్ట్రానికైనా ఉంది.

2022--23 ఆర్థిక సంవత్సరంలో చూస్తే ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయం కేవలం రూ.2,19,518కాగా, తెలంగాణలో తలసరి ఆదాయం రూ. 3,12,398లు. తెలంగాణ తలసరి ఆదాయంలో అత్యధిక భాగం హైదరాబాద్ నుంచే వస్తోంది. సహజ సిద్ధంగా మనకున్న బలాలను వినియోగించుకుంటూ ఆర్థిక పురోగతిలో ముందుకుసాగాల్సిన అవసరం ఉంది. దేశంలోనే రెండో అతిపెత్త సముద్రతీర ప్రాంతం మనకు ఉంది. 974 కి.మీ పొడవైన తీర ప్రాంతం కారణంగా పోర్టు ఆధారిత ఆర్థిక వ్యవస్థకు మనకు అపార అవకాశాలున్నాయి. దీనివల్ల తయారీ రంగాన్నికూడా గట్టి ఊతం లభిస్తుంది. పోర్టులను అభివృద్ధి చేయడం ద్వారా తయారీ రంగానికి తగిన సహకారాన్ని అందిస్తూ , 974 కి.మీ. తీరంవెంబడి వివిధ పారిశ్రామిక

(మిగతా 2లో)

## అప్పులు తేవడంలో జగన్‌కు పిహెచ్‌డీ : లోకేశ్



అమరావతి: మీ బిడ్డనంటున్న సీఎం జగన్ పట్ల ప్రజలు జర జాగ్రత్తగా ఉండాలని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సూచించారు. జగన్ అధికారంలోకి వచ్చాక ఆయన సొంత కంపెనీలు కళకళలాడితే.. రాష్ట్ర ఖజానా దివాలా తీసిందన్నారు. ఒక్కటంటే ఒక్క కొత్త కంపెనీ తెచ్చి యువతకు ఉద్యోగాలు ఇవ్వడం చేతకాని సీఎం.. అప్పులు తేవడంలో మాత్రం పీహెచ్‌డీ చేశారని ఎద్దేవా చేశారు. ఈ మేరకు లోకేశ్ ఎక్స్ (ట్విటర్)లో పోస్ట్ చేశారు.

“రాష్ట్ర పరిపాలనా కేంద్రం సచివాలయాన్ని రూ.370 కోట్లకు జగన్ తాకట్టుపెట్టారు. ఖనిజ సంపద తనఖాతో రూ.7వేల కోట్లు.. మందుబాబులను తాకట్టుపెట్టి రూ.33వేల కోట్ల అప్పులు తెచ్చారు. ఆయన పాలనలో ఇక మిగిలింది 5 కోట్ల మంది జనం మాత్రమే. ఇప్పటికీ తాను మీ బిడ్డనంటూ వేదికలపై ఊదరగొడుతున్న జగన్ మాటల వెనుక ఆంతర్యాన్ని ప్రజలు గుర్తించాలి. రానున్న 2 నెలలు ఆయనతో జాగ్రత్తగా ఉండాలి” అని లోకేశ్ పేర్కొన్నారు.

## ఏపీలో ఏప్రిల్ 1 నుంచి ఒంటిపూట బడులు ?



ఆ రోజు నుంచి తెలంగాణలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ స్కూల్స్‌కి ఇది వర్తించనుంది.

తెలంగాణలో అయితే సరే.. మరి ఆంధ్రప్రదేశ్‌లో హాఫ్ డే స్కూల్స్ ఎప్పటి నుంచి మొదలు కానున్నాయన్నదే ఇప్పుడు అందరిలోనూ మెదులుతున్న ప్రశ్న. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ దాదాపుగా ప్రతీ ఏటా మార్చి 15 నుంచి ఒంటిపూట బడులు అమలులోకి వస్తాయి. కానీ ఈసారి ఆంధ్రప్రదేశ్ ఇది కాస్త ఆలస్యం అయింది. అయితే తాజాగా ఇందుకు సంబంధించిన అప్‌డేట్ వచ్చేసింది. ఏపీలో ఒంటిపూట బడులు ఏప్రిల్ 1వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయని తెలుస్తోంది. ఈ ఏడాది పాఠశాలలు ఆలస్యంగా మొదలుకావడం వల్లే.. హాఫ్ డే స్కూల్స్ విషయంలో లేట్ అయిందని రాష్ట్ర పాఠశాల విద్యా కమిషనర్ ఒకరు తెలిపారు. దీనిపై నాలుగైదు రోజుల్లో అధికారికంగా ఆదేశాలు వచ్చే అవకాశం ఉంది.

గత పదిరోజుల నుంచి తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 10 గంటల తర్వాత అడుగు బయటపెట్టాలంటే చాలు.. జనాలు జంకుతున్నారు. విపరీతమైన ఎండ, ఉక్కపోతతో సతమతమవుతున్నారు. వైద్యులు అయితే.. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పిల్లలు, వృద్ధులు బయటకు రావద్దని సూచిస్తున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పెరుగుతోన్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో విద్యార్థులకు మార్చి 15వ తేదీ నుంచి ఒంటిపూట బడులను ప్రకటించింది.

## ఏమీ కట్టవద్దు మహాప్రభో ...




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖను ఎక్కడికో తీసుకువెళ్లాల్సిన అవసరం లేదని,ముందు అప్పుల కోసం పెట్టిన తాకట్టు నుంచి ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ విడిపిస్తే చాలు.విశాఖను ఎకనామిక్ గ్రోత్ ఇంజన్గా మార్చి అభివృద్ధితో పరుగులు పెట్టిస్తామని చెబుతున్న ముఖ్యమంత్రి లూలూ మాల్ ను ఎందుకు వెళ్లగొట్టారు? హెచ్ ఎస్ బీ సీ ని ఎందుకు పంపించేశారు? విశాఖ ఐ టీ కి ఎటువంటి సదుపాయాలు కల్పించకుడా ఎందకు పడుకోపెట్టారు? స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు అంగీకరించి అనుబంధ సంస్థలను ఎందుకు దెబ్బతీశారు? బంగారు బాతు లాంటి గంగవరం పోర్టులో ప్రభుత్వ వాటాలను ఎందుకు రెండో కంటికి తెలియకుండా కారు చౌకగా అమ్మేశారు? 1700 ఎకరాల కాపులుప్పాడ కొండపై లక్షల కోట్ల పెట్టుబడులతో డేటా సెంటర్ రాకుండా పిచ్చి మొక్కలు ఎందుకు మొలుస్తున్నాయి? వంటి వాటికి ముందు ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి. 31 మంది ఎంపీలు వుండి కేంద్ర ప్రభుత్వం ఇస్తానన్న రైల్వే జోన్ కి భూములు అప్పగించలేదని అసమర్థ, అవినీతి ప్రభుత్వానికి నేత్రుత్వం వహిస్తున్న జగన్ విశాఖను అంతర్జాతీయ స్థాయి కి తీసుకువెళతానంటే హాస్యాస్పదంగా వుంది.

బటన్ నొక్కడుకు డబ్బులేక విశాఖలోని తహసిల్దార్ కార్యలయాలు, ప్రభుత్వ విద్యా సంస్థలను తాకట్టు పెట్టినా జగన్ ఆ విశాఖను

### తాకట్టు లోనుంచి విశాఖను విడిపించు

తాకట్టు నుంచి , వైకాపానేతల కబ్జాల నుంచి , బయటి ప్రాంతాల వారి పెత్తనం నుంచి విడిపిస్తే అదే పదివేలు. ఆ ఐదేళ్లలో విశాఖలో రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఒక్క కార్యలయమైనా నిర్మించారా? ఒక్క ప్రభుత్వ శాఖ నైనా విశాఖకు తరలించారా?ఏమీ చేయకుండా ఎన్నికల ముందు ఓట్ల కోసం విశాఖపై అదేపనిగా ప్రేమ ఒలకబోస్తే నమ్మేంత అమయకులు విశాఖలో లేరు.ఆ కబ్జాలు తేల్చండి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విశాఖలో ప్రభుత్వ భూములను కాపాడాలని వేల మందితో ధర్నా చేసిన జగన్ ముఖ్యమంత్రి కాగానే వేల కోట్ల దనపల్లా భూములను తన వారికి అప్పగించారు.చివరికి తాను నమ్మే క్రైస్తవ మత సంస్థకు చెందిన సీ బీ సీ ఎన్ సీ భూములను విశాఖ ఎంపీ ఎం వీ వీ సత్యనారాయణకు అప్పగించేశారు. మధురవాడలో 70 ఎకరాల ఎన్ సీ సీ భూములు వైకాపా మంత్రి కొట్టు సత్యానారాయణ కుటుంబ పరమయ్యాయి. వృద్ధులు, అనాధల సంక్షేమం కోసం మీ తండ్రి వై ఎస్ రాజశేఖర రెడ్డి కేటాయించిన 12 ఎకరాల హయిగ్రీవా భూములు

(మిగతా 2లో)

## బ్యాంకు ఖాతాలకు మరోసారి కేవైసీ తప్పనిసరి



బ్యాంకులో మీకు ఖాతా ఉందా? అయితే, మీరు మరోసారి కేవైసీని అప్‌డేట్ చేయాల్సి రావొచ్చు. బ్యాంకులు తమ కేవైసీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి గానూ ఆ దిశగా అడుగులు వేస్తున్నాయి. ఇప్పటికే ఆర్‌బీఐ, ప్రభుత్వంతో చర్చిస్తున్నాయి. ముఖ్యంగా ఒకే ఫోన్ నంబర్‌తో వివిధ ఖాతాలు కలిగిన వారు లేదా జాయింట్ ఖాతాలు కలిగిన వారు మరోసారి కేవైసీ అప్‌డేట్ చేసుకోవాల్సి రావొచ్చు. అంతేకాదు వివిధ రకాల డాక్యుమెంట్లతో వేర్వేరు అకౌంట్లు తెరిచిన వారు అదనపు సమాచారం బ్యాంకులకు ఇవ్వాల్సి ఉంటుంది.

ఆర్థిక రంగంలో కేవైసీ నిబంధనలను ప్రామాణీకరించడం కోసం ఆర్థిక శాఖ కార్యదర్శి టీవీ సోమనాథన్ నేతృత్వంలో ఓ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీనిపై ఈ కమిటీ పనిచేస్తోంది. ప్రస్తుతం పాస్‌పోర్ట్, ఆధార్, ఓటరు గుర్తింపు కార్డు, ఎన్‌ఆర్‌ఈజీఏ కార్డ్, పాన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్ వంటి పత్రాల్లో ఏదో ఒకదానిని ఉపయోగించి బ్యాంకు ఖాతాను తెరిచే వీలుంది. చాలా మంది వీటిలో ఏదో ఒక డాక్యుమెంట్‌ను ఉపయోగించి ఖాతా తెరిచి ఉంటారు. అలాంటి వారు పాన్, ఆధార్, యునిక్ మొబైల్ నంబర్ వంటి వాటితో సెకండరీ వెరిఫికేషన్ చేయాల్సి ఉంటుంది. దీనివల్ల జాయింట్ ఖాతాలను సైతం అకౌంట్ అగ్రిగేటర్ల నెట్‌వర్క్ యాక్సెస్ చేయడానికి వీలు పడుతుంది. ప్రస్తుతం వ్యక్తిగత ఖాతాల సమాచారం మాత్రమే అకౌంట్ అగ్రిగేటర్లకు అందుతోంది.

మరోవైపు ఫిన్‌టెక్ సంస్థలు అనుసరిస్తున్న కేవైసీ నిబంధనల పట్ల ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ అభ్యంతరం వ్యక్తంచేస్తోంది. కొన్ని సంస్థలు క్రెడిట్ బ్యూరోలకు రిపోర్ట్ చేయడం లేదని చెబుతోంది.

(మిగతా 2లో)

## బీసీ డిక్లరేషన్.. చంద్రబాబు, పవన్ కల్యాణ్ భారీ బహిరంగ సభ



అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతుండటంతో టీడీపీ, జనసేన కూటమి స్పీడును పెంచింది. అధికారమే లక్ష్యంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో టీడీపీ, జనసేన ఆధ్వర్యంలో మంగళగిరిలో జయహో బీసీ సభ నిర్వహిస్తున్నాయి. ఈ సభా వేదికగా ఇరు పార్టీల అధినేతలు చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ కలిసి ఉమ్మడి బీసీ డిక్లరేషన్‌ను ప్రకటించనున్నారు. బీసీల ఓటు బ్యాంకే లక్ష్యంగా ఈ రోజు హామీలు ప్రకటించనున్నారు. బీసీలను ఎలా ఆకట్టుకోవాలనే దానిపై ఇప్పటికే ఇరు పార్టీలు ఓ క్లారిటీకి వచ్చాయి. ఈ క్రమంలో మంగళగిరి వేదికగా బీసీ డిక్లరేషన్ ఎలా ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది.

(మొదటి పేజీ తరువాయి)

## ఏమీ కట్టవద్దు మహాప్రభో ...

ఎంపీ ఎంవీవీకి అక్రమంగా కట్టబెట్టారు. 50 ఎకరాల రేడియంట్ భూములు వైకాపా ఎంపీల ఆస్తులయ్యాయి. కడపలో వుండే మీ బాబాబ్ విశాఖలో విల్లాసం పేరిట పలు అక్రమాలతో విల్లా ప్రాజెక్టు చేపట్టారు. సినిమా షూటింగ్ లు చేయాల్సిన రామానాయుడు స్టూడియో లో వాటాలు కొట్టేసి రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుగా మార్చారు. విశాఖ భీమిలి బీచ్ రోడ్ లోని సీ ఆర్ జడ్ ప్రాంతమంతా మీ నేతల కబ్జాలతో నిండిపోయింది. విశాఖలో స్వాతంత్ర సమరయోధులు, మిలటరీ ఉద్యోగులకు ఇచ్చిన వందల ఎకరాలు మీ నేతల పరమయ్యాయి.పారిశ్రామిక వేత్తలు ఎన్నో వ్యవప్రయాశలకు ఓర్చి నిర్మించిన బే పార్క్ హెూటల్, రాడిసన్ హెూటల్, పలు ఫార్మా యూనిట్లు కేవలం అధికార పెత్తతంతో వైకాపా పెద్దల పరమయ్యాయి. విశాఖకు ఇంత ద్రోహం చేసి ఇప్పుడు ఎక్కడికో పరుగులు పెట్టిస్తాను అని అంటే నమ్మే పరిస్థితులు లేవు. రాష్ట్రం నుంచి జగన్ ను పరుగులు పెట్టించేందుకు జనం సిద్ధంగా వున్నారు. పెట్టేబేడా సర్దుకొని పారిపోయేందుకు మీరు సిద్ధం కండి.ఈ కార్యక్రమం లో చోడవరం నియోజకవర్గం సమన్వయకర్త పివిఎస్ఎన్ రాజు, ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమానవయ్యకర్త లు నాగలక్ష్మి చౌదరి, కిరణ్ ప్రసాద్ పాల్గొన్నారు.

# యాప్‌ల పునరుద్ధరణకు గూగుల్ అంగీకారం

సర్వీస్ ఫీజుల వివాదం నేపథ్యంలో గూగుల్ ప్లే స్టోర్ 10 భారతీయ కంపెనీల యాప్‌లను తొలగించిన విషయం తెలిసిందే. దీనిపై కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం గూగుల్ ప్రతినిధులతో సమావేశమైంది. ఈ క్రమంలో కేంద్రం సూచనలను గూగుల్ అంగీకరించింది. గూగుల్ తన ప్లే స్టోర్‌లో తొలగించిన భారతీయ యాప్‌లను పునరుద్ధరించడానికి అంగీకరించింది. వివాదాస్పద చెల్లింపు సమస్యకు పరిష్కారం కోసం పని చేస్తుందని ఐటి, టెలికాం మంత్రి అశ్విని వైష్ణవ్ మంగళవారం తెలిపారు. గూగుల్, స్టార్టప్‌లు సోమవారం ప్రభుత్వంతో అనేక మార్లు చర్చలు జరిపాయి. ఆ తర్వాత టెక్ దిగ్గజం తొలగించబడిన యాప్‌లను పునరుద్ధరించడానికి అంగీకరించింది. రాబోయే నెలల్లో గూగుల్, స్టార్టప్ కమ్యూనిటీ దీర్ఘకాలిక పరిష్కారానికి చేరుకోగలదని నమ్ముతున్నామని అని మంత్రి చెప్పారు. ఈ సందర్భంగా కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ, "గూగుల్, స్టార్టప్ కంపెనీ రెండూ మాతో సమావేశ మయ్యాయి. మేము చాలా నిర్మాణాత్మకంగా చర్చించాము, చివరకు, అన్ని యాప్‌లను స్టేటస్ ప్రకారం జాబితా చేయడానికి గూగుల్ అంగీకరించింది. శుక్రవారం ఉదయం (1 మార్చి) ఆ స్థితి పునరుద్ధరించబడుతుంది. గూగుల్ మా సాంకేతిక అభివృద్ధి ప్రయాణానికి మద్దతు ఇస్తోంది.. రాబోయే నెలల్లో, స్టార్ట్-అప్ కంపెనీ, గూగుల్ రెండూ దీర్ఘకాలిక పరిష్కారానికి వస్తాయని మేము నమ్ముతున్నాము." అంటూ పేర్కొన్నారు.



అయితే, బిల్లింగ్ సమస్య నేపథ్యంలో శుక్రవారం గూగుల్ ప్లే స్టోర్ 10 భారతీయ కంపెనీల యాప్‌లను తొలగించింది. యాప్ డెవలపర్లు తమ మార్గదర్శకాలను పాటించడం లేదని, అందుకే ఈ చర్య తీసుకుంటున్నామని సెర్చ్ ఇంజన్ కంపెనీ తెలిపింది. దీంతో యాప్‌లను పునరుద్ధంచే బాధ్యతను కేంద్ర కమ్యూనికేషన్లు, ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్ తీసుకున్నారు. ఇలాంటి చర్యను ప్రభుత్వం సమర్థించదని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వంతో చర్చలకు రావాలంటూ గూగుల్ ప్రతినిధులను కోరారు.

గూగుల్ కొత్త ఫార్ములా ప్రకారం,.. ఇది ప్లే స్టోర్‌లోని యాప్‌లను ఉచితంగా రిలిస్ట్ చేస్తుంది. ఆ యాప్‌లలో ఏదైనా లావాదేవీ Google బిల్లింగ్ సిస్టమ్ ద్వారా జరగదు. ఈ యాప్‌లు వాటి సంబంధిత వెబ్‌సైట్‌ల ద్వారా ఏదైనా మూడవ పక్ష చెల్లింపు ఛానెల్‌ని ఉపయోగించవచ్చు. 15 నుండి 30 శాతం వరకు కమీషన్ చెల్లించాల్సిన అవసరం లేదు. అయినప్పటికీ, గూగుల్ చెల్లింపు వ్యవస్థను ఉపయోగించడం కొనసాగించేవారు ఇప్పటికీ కమీషన్‌లను చెల్లించాల్సి ఉంటుంది. తగిన నోటీసును అందించకుండా జాబితా నుండి తొలగించిన గూగుల్ చర్యపై అంతకుముందు స్టార్టప్‌లు అసంతృప్తి వ్యక్తం చేశాయి. భారీగా కమీషన్లు డిమాండ్ చేయడం వల్ల తాము మనుగడ సాగించాలంటే "గూగుల్ ట్యాక్స్"గా భారాన్ని మోపవలసి వస్తుందని వారు ఆందోళన వ్యక్తంచేశారు.

## పంచాంగం

బుధవారం 06-03-2024
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం ,శిశిర ఋతువు
మాఘ మాసం

| | |
|---|---|
| తిథి | : బ. ఏకాదశి రా. 12.04 |
| నక్షత్రం | : పూర్వాషాఢ ఉ. 10.44 |
| వర్జ్యం | : సా. 06.25 ల 07.56 |

## టేబుల్ టాపర్ల మధ్య పోరు.. టాస్ నెగ్గిన ముంబయి

క్రికెట్ మ్యాచ్‌లో తమ అభిమాన ఆటగాడు అద్భుతమైన క్యాచ్ పడితే స్టేడియంలోని ప్రేక్షకులు కేరింతలు కొట్టడం సహజమే. కానీ, ఏ జట్టుతోనూ సంబంధం లేని ఓ బాల్ బాయ్ పట్టిన క్యాచ్‌కు ఆటగాళ్లు సహా స్టేడియంలోని ప్రేక్షకులంతా ఫిదా అయ్యారు. పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో ఇస్లామాబాద్ యునైటెడ్, పేషావర్ జల్మీ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఈ సంఘటన జరిగింది. ఇస్లామాబాద్ పేసర్ ఫహీమ్ అష్రఫ్ వేసిన బంతిని అమర్ జమాల్ భారీ షాట్‌గా మలిచాడు. గాల్లోకి ఎగిరిన ఆ బంతిని బౌండరీ బయట నిలుచున్న బాల్ బాయ్ అద్భుతంగా ఒడిసి పట్టాడు. అతడి ప్రయత్నానికి ముగ్ధుడైన న్యూజిలాండ్ స్టార్ ఆటగాడు కొలిన్ మన్రో.. బాలుడి వద్దకు వెళ్లి అభినందించాడు. ఇదే మ్యాచ్‌లో అంతకు ముందు ఓ క్యాచ్‌ను పట్టు కోలేకపోయిన ఆ బాలుడు.. రెండో అవకాశాన్ని చక్కగా వినియోగించుకోవడం గమనార్హం.

(మొదటి పేజీ తరువాయిలు)

### విశాఖలో సమీకృత ఆర్థిక శాఖ సొంత కార్యాలయం ప్రారంభం

ప్రభుత్వ ఆలోచన యువతకి ఎంతో మేలు కలుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి శంషేర్ సింగ్ రావత్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఖజానా మరియు లెక్కల శాఖ సంచాలకులు ఎస్.మోహన్ రావు, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### బ్యాంకు ఖాతాలకు మరోసారి కేవైసీ..

దీనివల్ల క్రెడిట్ బ్యూరోలు ఇచ్చే డేటాపై ఆధారపడే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి. రిస్క్ పొంచి ఉందని ఆర్‌బీఐ వద్ద ఆందోళన వ్యక్తంచేశాయి. ఈ నేపథ్యంలో బ్యాంకులు అదనపు కేవైసీని తీసుకురావాలని యోచిస్తున్నాయి.

### విశాఖ ఆర్థికాభివృద్ధి కి ముఖ్యమంత్రి హామీ

వాడలను అభివృద్ధి చేసుకుంటూ, మరోవైపు విశాఖపట్నాన్ని అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళ్లాలి. ఈ రెండూ కలిసి రాష్ట్రానికి మంచి ఆర్థిక ప్రగతిని అందిస్తాయి.

2019కు ముందు కేవలం 4 చోట్ల నుంచే ఎగుమతులు జరిగేవి. కాని మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మనం మరో నాలుగు పోర్టులు కడుతున్నాం. వీటి పనులు శరవేగంగా ముందుకు సాగుతున్నాయి. దాదాపు రూ.16వేల కోట్ల పెట్టుబడులు పెడుతున్నాం. ఇప్పటికే దాదాపుగా రూ.4వేల కోట్లు ఖర్చుచేశాం. రామాయపట్నం పోర్టులో వచ్చే నెలలోనే షిప్పులు వచ్చే పరిస్థితి నెలకొందని అధికారులు చెప్తున్నారు. మచిలీపట్నం, కాకినాడలోని ప్రయివేటు పోర్టు, మూలపేట పోర్టులవద్ద కూడా పనులు శరవేగంగా ముందుకు సాగుతున్నాయి. నాలుగులో మూడు పోర్టులు ప్రభుత్వ రంగంలో వస్తుండగా, మరో పోర్టు ప్రయివేటు రంగంలో వస్తోంది. బ్లూ ఎకనామీకి ఊతమిచ్చేలా 10 ఫిషింగ్ హార్బర్లను నిర్మిస్తున్నాం. తీరం వెంబడి ప్రయాణిస్తే ప్రతి యాభై కిలోమీటర్లకు ఒక పోర్టు లేదా ఒక ఫిషింగా హార్బర్ ఉంటుంది. అలాగే 6 ఫిష్ ల్యాండింగ్ సెంటర్లను కూడా ఏర్పాటు చేస్తున్నాం.

వీటితోపాటు పారిశ్రామిక నోడ్ను అభివృద్ధి చేస్తూ కొప్పర్తిలో ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ను నెలకొల్పాం. అచ్యుతాపురం, ఓర్వకల్లు, కృష్ణపట్నంలలో పారిశ్రామిక పార్కును అభివృద్ధి చేస్తున్నాం. అలాగే రాష్ట్రమంతటా కూడా సమతుల్య అభివృద్ధి ఉండేలా చూస్తున్నాం.

ప్రభుత్వం తీసుకుంటున్న సానుకూల చర్యల వల్ల, వ్యాపార అనుకూల వాతావరణం వల్ల గడచిన మూడేళ్లుగా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్లో రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచింది. పారిశ్రామిక వేత్తలకు, పారిశ్రామిక రంగాన్ని రాష్ట్రం ఎంత స్నేహపూర్వకమైనదో చెప్పడానికి ఇదే ఉదాహరణ.

గత ఏడాది ఇదే విశాఖట్నంలో నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు సందర్భంగా రూ.13 లక్షల కోట్లకుపైగా విలువైన 352 ఒప్పందాలు కుదిరాయి.దాదాపు 6 లక్షల మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. ఇందులో 39 శాతం ఒప్పందాలు ప్లాంట్ల ఏర్పాటు ద్వారా ఇప్పటికే కార్యరూపంలోకి వచ్చాయి. మిగిలిన ఒప్పందాలు కూడా శరవేగంగా అమల్లోకి వస్తున్నాయి.

కేవలం అతి పెద్ద తయారీ పరిశ్రమలు రావడంద్వారానే ఆర్థికాభివృద్ధి సాధ్యం కాదు. గడచిన ఐదేళ్ల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేసి, లబ్ధిదారులను సుస్థిర స్వయం ఉపాధి మార్గాలవైపు నడిపించింది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు గణనీయమైన మార్పును తీసుకు వచ్చాయి. లంచాలకు తావులేకుండా, దళారీలు లేకుండా అవినీతి లేకుండా అత్యంత పారదర్శకంగా పథకాలు డీబీటీ పద్ధతిలో అమలు చేసింది. ప్రతి సంక్షేమ పథకం కూడా లబ్ధిదారులను చేయిపట్టుకుని నడిపించాయి. ఉదాహరణకు చేయూత పథకాన్ని తీసుకుంటే క్రమం తప్పకుండా ఒకే మహిళకు రూ.18,750లు చొప్పున నాలుగేళ్లపాటు స్థిరంగా ఇచ్చాం. ఆ లబ్ధిదారులైన మహిళలను బ్యాంకులతో అనుసంధానం చేశాం. అమూల్, ఐటీసీ, రియలన్స్, పీ అండ్ జీ లాంటి పెద్ద కంపెనీల భాగస్వామ్యంతో వారికి స్వయం ఉపాధి మార్గాలు ఏర్పాటు చేశాం. వాళ్లకాళ్లమీ వాళ్లు నిలబడేలా చేశాం. రాష్ట్రం ప్రభుత్వం ఈ ఐదేళ్లలో అమలు చేసిన ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని కూడా ఇలాగే అమలు చేసింది. ఇదివరకు జీవనోపాధి పొందుతున్న మార్గాన్ని బలోపేతం చేయడమో లేక కొత్త ఉపాధి మార్గాన్ని సృష్టించడమో జరిగింది.

ఉద్యోగ రంగాన్ని మొత్తం చూస్తే.. ప్రభుత్వంలో ఉన్నవి కొన్ని మాత్రమే. ప్రభుత్వ ఉద్యోగులు కొద్దిమంది మాత్రమే ఉన్నారు. మేం అధికారంలోకి రాకముందు ప్రభుత్వ రంగంలో ఉన్న ఉద్యగుల సంఖ్య 4లక్షలు అయితే, మేం వచ్చిన తర్వాత సుమారో మరో 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగులను జోడించగలిగాం. దశాబ్దాలపాటు రాష్ట్ర ప్రభుత్వంలో ఉద్యోగుల సంఖ్య 4 లక్షలు అయితే, 50శాతం అధికంగా కొత్త ఉద్యోగాలను మేం అధికారంలోకి వచ్చాక సృష్టించగలిగాం. అలాగే భారీ పరిశ్రమల విషయంలో కూడా కోట్లాది రూపాయల పెట్టుబడులను పెడితే, ఆ పెట్టుబడులు ఉద్యోగావకాశాల రూపంలో మారేది కూడా స్వల్పంగానే ఉంటుంది. కాని, ఉద్యోగ ఉపాధి రంగాల్లో పెద్ద వాటా వ్యవసాయం సహా ఇతర మూడు రంగాల్లో ఉన్నాయి.

వ్యవసాయరంగంపై 62శాతం మంది ప్రజలు ఆధారపడి ఉన్నారు. 52 శాతం మంది రైతులకున్న భూమి అర హెక్టారు లోపలే. 70 శాతం మంది రైతులకున్న భూమి హెక్టారు లోపలే. అభివృద్ధిగురించి మనం మాట్లాడుకునేటప్పుడు ఈ వాస్తవ అంశాలను పరిగణలోకి తీసుకోవాలి. మనకు పెద్ద మొత్తంలో సన్న, చిన్నకారు రైతులే ఉన్నారు. వీరు ఆదాయాలు పొందలేకపోతే ఆర్థిక వ్యవస్థ కుప్పకూలి పోతుంది. అందుకే రైతులకు చేయూనిచ్చి నడిపించడానికి, ఆర్బీకేల ద్వారా, అగ్రికల్చరల్‌అసిస్టెంట్లను పెట్టడం ద్వారా, రైతు భరోసా ద్వారా వారికి తోడుగా నిలుస్తున్నాం. ఉపాధి రంగంలో వ్యవసాయానిది ప్రముఖ పాత్ర. ఇక మరో కీలక రంగం ఎంఎస్ఎంఈలు. అతి భారీ, భారీ పరిశ్రమల వల్ల కేవలం 3,4 లక్షల ఉద్యోగాలు ఉన్నాయనుకుంటే ఎంఎస్ఎంఈల్లో 30 లక్షల మంది ఉద్యోగాలు చేస్తున్నారు. ఎంఎస్ఎంఈల ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగ కల్పన జరుగుతుంది.

వీటన్నింటికంటే ఎక్కడు మంది స్వయం ఉపాధి మార్గాల ద్వారా జీవిస్తున్నారు.

1.5 కోట్ల మంది స్వయం ఉపాధి పొందుతున్నారు. ఆర్థిక వ్యవస్థ బలోపేం వెనుక వీరి పాత్రే కీలకం. రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాలు, కార్యక్రమాల ద్వారా వీరికి చేదోడుగా నిలుస్తోంది. వారి స్వయం ఉపాధికి సహకారాన్ని అందిస్తోంది. ఉదాహరణకు చూసుకుంటే రాష్ట్రంలో కోటిమందికిపైగా మహిళలు స్వయం సహాయ సంఘాల్లో ఉన్నారు. మన ప్రభుత్వం అధికారంలోకి రాకముందు స్వయం సహాయక సంఘాల రుణ బకాయిలు, ఎన్పీఏలు 80శాతం వరకూ ఉండేవి. ఇప్పుడు కేవలం 0.3శాతం మాత్రమే ఉన్నాయి. కోటిమంది మహిళలు దీనిపై ఆధారపడి ఉన్నారు. అలాగే కార్లు, వాహనాలు నడుపుతూ బతుకుతున్న వారిని వాహనమిత్ర ద్వారా చేదోడుగా నిలుస్తున్నాం. అలాగే కులవృత్తులు చేసుకుంటున్న నాయీబ్రాహ్మణులు, రజకులు, టైలర్లు వంటి వారికి కూడా ప్రభుత్వం చేదోడుగా నిలిచింది. ఆర్థికాభివృద్ధిలో వీరందరిదీ కీలక పాత్ర. రాష్ట్రంలో ఇలా ప్రతి వర్గానికి కూడా చేయూత నందించేలా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది. కోవిడ్ లాంటి సంక్షోభ సమయంలో కూడా ఎంఎస్ఎంఈలకు సకాలంలో ప్రోత్సాహకాలను విడుదలచేసి ప్రభుత్వం వారిని ఆదుకుంది. ఇది ఎంఎస్ఎంఈల రంగాన్ని రక్షించింది. అందుకే ఈ రంగంలో వృద్ధి గతంతో పోలిస్తే గణనీయంగా ఉంది. 2018--19లో ఆర్థిక వృద్ధిరేటులో రాష్ట్రం చివరల్లో ఉంటే గత ఏడాది మొదటి ఐదు రాష్ట్రాల్లో నిలవడం దీనికి నిదర్శనం. భారత్లో తయారీ రంగం జీవీఏలో రాష్ట్ర తయారీ రంగం జీవీఏ 2019-24 మధ్య 4శాతంగా ఉంటే, 2014--19 మధ్య కేవలం 2.9శాతం మాత్రంగా ఉండడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం.

మరి ఇలాంటి నేపథ్యంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను శరవేగంగా ముందుకు ఎలా తీసుకెళ్లాలన్న దానిపై ఇప్పుడు మనం ఆలోచన చేయాలి? వైజాగ్ విషయంలో మనం ఏం చేయాలి? వైజాగ్‌అభివృద్ధి చరిత్రను మనం ఏరకంగా మార్చాలి? వచ్చే పదేళ్లలోగా మనం హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు లాంటి మహా నగరాలతో ఎలా పోటీపడాలి? అన్నదానిపై మనం దృష్టిపెట్టాలి. ఇదే విజన్ విశాఖకు అర్థం, పరమార్థం కావాలి.

ఈ ప్రాంతం పట్ల ఈ నగరం పట్ల అభిరుచి, అంకిత భావం, చిత్తశుద్ధి లేకపోతే ఈ విజన్‌అన్నది సాకారం కాదు, వాస్తవంలోకి రాదు.

అన్నికంటే ముందు ఒక ముఖ్యమంత్రిగా ఉన్న నేను ఇక్కడకు వచ్చి నివాసం ఉండాలి.

ఆది నేను అనగానే, మన రాష్ట్రంలో ఉన్న ప్రతిపక్షాలు, సొంత ప్రయోజనాలు ఉన్న నెగెటివ్ మీడియా ఒక్కసారిగా బోరున విలపిస్తాయన్న సంగతి మీ అందరికీ తెలిసిందే.

వైజాగ్కు మారుస్తాన్నామంటే చాలు, ఇక్కడ భూముల కబ్జాచేయడానికి వస్తున్నారనీ, అది చేస్తున్నారనీ, ఇది చేస్తున్నారనే రక రకాల కథనాలు ప్రచురిస్తున్నారు, ప్రసారంచేస్తున్నారు.

సిగ్గులేకుండా ఇలాంటి రాతలు రాస్తున్నారు. సిగ్గులేకుండా చూపిస్తున్నారు.

కోర్టులకు వెళ్తున్నారు. కేసులు వేస్తున్నారు. ఇవన్నీ ఎందుకు వాళ్లు చేస్తున్నారంటే ముఖ్యమంత్రి అనే వ్యక్తి విశాఖపట్నం రాకూడదు.

ముఖ్యమంత్రి అనే వ్యక్తి ఇక్కడకు వస్తే, ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్గా పురోగతి సాధిస్తుంది. అందుకే సీఎం ఇక్కడకు రాకూడదని అనుకుంటున్నారు. దీనివెనుక మరోచోట వారికి స్వార్థ ప్రయోజనాలు ఉన్నాయి. అక్కడ రాజధాని ప్రకటనకు ముందే వేలాది ఎకరాలు భూమిని కొనుగోలు చేశారు. బినామీల పేర్లతో భూములు కొన్నారు. విశాఖపట్నం ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ అనగానే ఈ భూముల కొన్నవారంతా అక్కడ వారి భూముల రేట్లు తదుపరి పడిపోతాయని ఒక్కసారిగా భీతిల్లిపోయారు. వారి స్వప్రయోజనాల కారణంగా వైజాగ్ సందిగ్ధంలోకి వెళ్లాల్సి వచ్చింది.

నేను ఈ సందర్భంగా మీకు హామీ ఇస్తున్నాను. మార్పులు అనేవి అనివార్యం. హైదరాబాద్, చెన్నై, బెంగుళూరులతో పోటీపడాలంటే వైజాగ్ అనేది ఎకనామిక్ ఇంజిన్-- ఆర్థిక చోదకశక్తి కావాల్సిందే.

నాకేమైనా స్వప్రయోజనం ఉంటే నేను కడప గురించి మాట్లాడేవాడిని.

రాష్ట్రం అనేది ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరిదీ అనేది నా అభిప్రాయం.

భవిష్యత్తు తరాలకు ఏది చేస్తే మంచిది, మన పిల్లలకు ఏం చేస్తే బాగుంటుంది, ఏం చేయడం వల్ల రాష్ట్ర ఆదాయాలు పెరుగుతాయి, దేని వల్ల ఆర్థికంగా పురోగమిస్తాం, అనేరకంగా మనం ఆలోచన చేయకపోతే, ఈ కోణంలో మనం వైజాగ్ను మనం ఆలోచించలేకపోతే ఇంకెవరు ఆలోచిస్తారు? అన్నది మనం అంతా ప్రశ్నించుకోవాలి.

నాయకుడి దార్శినికత తప్పు అయితే... నాయకుడి దార్శినికత నెగెటివ్ అయితే... వైజాగ్ వృద్ధిచెందదు, విస్తరించదు.

దురదృష్టవశాత్తూ కార్యనిర్వాహక రాజధానిగా విశాఖపట్నం కోసం ఎవరైనా నిలబడ్డారంటే.. అది నేను మాత్రమే. ఇది వాస్తవం.

విశాఖపట్నంకోసం ప్రతిపక్షాలతోనూ, స్వప్రయోజనాలున్న మీడియాతోనూ పోరాడుతున్నాం.

వారిలో ప్రతి ఒక్కరూ కూడా విశాఖపట్నం కార్యనిర్వాహక రాజధాని కాకూడదని కోరుకుంటున్నారనేది వాస్తవం.

వైజాగ్ తప్పనిసరిగా అభివృద్ధి చెందాలి.

ఒకవైపు కోర్టు కేసులు నడుస్తున్నాయి, మరోవైపు విశాఖపట్నాన్ని చాలామంది వ్యతిరేకిస్తున్నప్పటికీ ఎన్నికలు ముగిసిన తర్వాత నేను విశాఖలోనే నివాసం ఉంటాను. నా ప్రమాణస్వీకారోత్సవం కూడా విశాఖలోనే జరుగుతుంది. వైజాగ్ పట్ల నాకున్న కృతనిశ్చయం ఇది.

విశాఖ అభివృద్ధికోసం పదేళ్ల విజన్‌ఇది.

మనం ఈ నగరాన్ని ఓన్ చేసుకోవాలి.

కార్యనిర్వాహక రాజధానిగా తీర్చిదిద్దాలి.

దీనికోసం సాకారమయ్యేలా, వాస్తవ రూపంలో ప్రతింబింబించేలా వైజాగ్ కోసం మార్గదర్శక ప్రణాళిక రూందించాం.

పెద్దగా కలలు కని, ఆచరణలో మాత్రం ఏమీ సాధ్యంకానట్టుగా కాకుండా వాస్తవిక దృక్పథంతో, అనుకున్నవన్నీ సాకారమయ్యేలా ఈ విజన్ను రూపొందించాం.

పదేళ్లకాలంలో ఇవన్నీకూడా వాస్తవ రూపం దాలుస్తాయి.

కేవలం రాష్ట్ర ప్రభుత్వమే కాకుండా కేంద్ర ప్రభుత్వం, పీపీపీ పద్ధతుల్లో, ప్రయివేటు రంగం వీరందరూ కూడా ఈ విజన్ సాకారంలో భాగస్వాములు అవుతారు.

పదేళ్లకాలంలో హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై నగరాలకు పోటీగా విశాఖ నగరాన్ని తీర్చిదిద్దేలా ఈ విజన్ ఉంటుంది.

రాజధానిగా అమరావతి ఆలోచనను నేను ఎందుకు వ్యతిరేకించాలి? అలాంటి వ్యతిరేకత కూడా నాకేమీ లేదు. పైగా శాసన రాజధానిగా అమరావతిని ప్రటించిందీ, నిర్ణయించిందీ నేనే. కర్నూలును కూడా న్యాయరాజధానిగా ప్రకటించిందీ నేనే. నాకేం ఎలాంటి వ్యతిరేకతా లేదు. కాని వాస్తవం ఏంటంటే.., అమరావతి అనేది 50వేల ఎకరాల వర్జిన్ ల్యాండు, ఖాళీ భూమి. రోడ్లు, నీళ్లు, విద్యుత్ లాంటి కనీస సదుపాయాలు కల్పించడానికి మాత్రమే వాళ్లు ఇచ్చిన డీపీఆర్ ప్రకారమే ఎకరాకు రూ.2 కోట్లు ఖర్చు అవుతుంది. అమరావతి ప్రాంతంలో భవనాలు రావాలంటే దానికి ముందు కనీసంగా రూ.1లక్ష కోట్లు పైనే ఖర్చు చేయాల్సి వస్తుంది. ఇవాళ మనం ఒక లక్ష కోట్లు అనుకుంటే.. 20 ఏళ్లలో ఏటా రూ.5వేల కోట్లు చొప్పున వేసుకుంటే సుమారుగా 10 లక్షల కోట్లో, అది చివరకు ఖర్చులు పెరిగీ, పెరిగి ఏ రూ.15లక్షల కోట్లో అయినా అవుతుంది. అందుకనే అమరావతి ఆలోచనకు నేను వ్యతిరేకం కాదు, కాకపోతే అక్కడ అది చేయలేం అంటున్నాం.

కాని వైజాగ్ విషయానికొస్తే.. కనీస మౌలిక సదుపాయాలు ఇప్పటికే ఉన్నాయి. మంచి రోడ్లు, కరెంటు, తాగునీటి సదుపాయం.. ఇలా అన్ని మౌలిక సదుపాయాలు ఉన్నాయి. కొన్ని మెరుగులు దిద్దితే సరిపోతుంది. వీటితో సిటీ రూపురేఖలు గణనీయంగా మారుతాయి.

కార్యనిర్వాహక రాజధానిగా ఇక్కడకు మారే సమయంలో ఉద్యోగులు పనిచేసుకునేందుకు ఐకానిక్ సెక్రటేరియట్ ఒకటి ఉండాలి. ఇది దేశం దృష్టిని ఆకర్షించాలి. అలాగే దేశం అంతా ఇటు చూసేలా ఐకానిక్ కన్వెన్షన్ సెంటర్, అలాగే అహ్మదాబాద్ తరహాలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం ఉండాలి. మ్యాచ్లు జరిగేటప్పుడు దేశం మొత్తమే కాదు , ప్రపంచం మొత్తంకూడా మాట్లాడుకోవాలి.

ఇవన్నీవస్తే ప్రపంచంలో వైజాగ్ స్థాయి పెరుగుతుంది.

దేశం మొత్తమే కాదు, ప్రపంచం మొత్తం సంభ్రమాశ్చర్యంతో చూస్తుంది.

ప్రపంచ ఆధునిక సాంకేతిక రంగంలో అంశాలను బోధించేలా ఎమర్జింగ్ టెక్నాలజీ యూనివర్శిటీ ఒకటి రావాల్సి ఉంది. ఎమర్జింగ్ టెక్నాలజీలో మన విద్యార్థులకు ఇది చక్కటి వేదిక కావాలి.

అలాగే భోగాపురం ఎయిర్పోర్టు నిర్మాణం శరవేంగా సాగుతోంది. 15--18 నెలల్లో పూర్తిచేయడానికి చాలా వేగంగా పనిచేస్తున్నారు.

భోగాపురం ఎయిర్ పోర్టును అనుసంధానించేలా ఆరు లేన్లతో అందమైన బీచ్ కారిడార్ రోడ్డు ప్రాజెక్టు కూడా రావాల్సి ఉంది.

అలాగే మెట్రో రైల్ ప్రాజెక్ట్, ఏడాది కాలంలోగా ప్రారంభమయ్యే మూలపేట పోర్టు.

దీంతో మొత్తం హారిజాంటల్ గ్రోత్ కారిడార్ ఏర్పడుతుంది. అలాగే డేటా సెంటర్, సబ్మెరైన్ కేబుల్ రూపంలో పెద్ద పెట్టుబడులు అదానీ పెడుతుంది.

రాష్ట్ర ప్రభుత్వం నుంచి చేయాల్సినవన్నీ చేశాం.

వచ్చే 5--6 ఏళ్లలో విడతల వారీగా ఈప్రాజెక్టు కూడా అందుబాటులోకి వస్తుంది.

అలాగే ఆతిథ్య రంగంలో కూడా పెద్ద ఎత్తున ప్రాజెక్టులు వస్తున్నాయి. ఓబరాయ్, మై ఫెయిర్ కూడా పెట్టుబడులు పెట్టబోతున్నాయి. బెస్ట్ ఫైవ్ స్టార్ సదుపాయాలు రాబోతున్నాయి.

అలాగే ఎన్టీపీసీ, గ్రీన్ హైడ్రోజన్ రూపంలో రూ.30వేల కోట్ల పెట్టుబడులు రాబోతున్నాయి.

ప్రధానమంత్రి నిన్ననే దీనికి శంకుస్థాపన చేశారు.

ఇవన్నీ కూడా సాధ్యం కానివి కాదు. ఇవన్నీకూడా వాస్తవరూపంలోకి వచ్చేవే.

వచ్చే పదేళ్లలో ఇవన్నీ రాబోతున్నాయి.

ఇవేమీ ఊహించలేనివి కూడాకాదు. ఇవన్నీకూడా సాకారమయ్యేవే.

అలాగే హైస్పీడ్ రైలు కారిడార్లపై కూడా ప్రధానమంత్రితో మాట్లాడుతున్నాం.

హైదరాబాద్ - వైజాగ్, విజయవాడ- బెంగళూరుల మధ్య హైస్పీడ్ రైల్ కారిడార్లకోసం సంప్రదిస్తున్నాం.

ఇవన్నీరావడమే కాకుండా, సీఎంకూడా ఇక్కడకు వస్తే పదేళ్లకాలంలో వైజాగ్ ప్రపంచంలోని, దేశంలోని అత్యుత్తమ నగరాలతో పోటీపడుతుంది.

ఇన్ని అడ్డంకులు ఉన్నా, అవరోధాలు ఉన్నా విశాఖ నగర వాసులకు నేను ఒక్కటే చెప్తున్నాను. మనం తప్పక విజయం సాధిస్తాం.

విశాఖ సమాచారమ్
బుధవారం 06-03-2024

## మార్చి 8 వ తేది మహా శివ రాత్రి సందర్భంగా...

శివరాత్రి జాగారం, ఉపవాసం ఎందుకు చేస్తారో తెలుసా ?

శివరాత్రి పర్వదినాన ప్రముఖ శైవ క్షేత్రాలన్నీ శివ నామ స్మరనతో మారుమోగిపోతున్నాయి.

శివారాధనలో లింగరూపంలో పూజిస్తారు.

ప్రతి లింగంలోనూ శివుని జ్యోతి స్వరూపం వెలుగుతుందని నమ్మకం.

వీటిలో ద్వాదశ జ్యోతిర్లింగాలు ప్రధానమైనవి.

మహాశివరాత్రి పర్వదినాన శివాలయాల్లో భక్తుల రద్దీ కనిపిస్తుంది.

అభిషేకాలు, పూజలతో పరమశివుని ఆరాధిస్తారు. దేశంలోని ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఈ విశిష్ట దినాన రోజంతా ప్రత్యేక పూజలు జరుపుతారు. రాత్రి కూడా దేవాలయాలు తెరిచే ఉంటాయి. పూజలు, భజనలతో శివనామం మారుమోగుతుంటుంది.

ఈ పర్వదినాన లింగాష్టకం , శివ పంచాక్షరి జపిస్తారు.

దీపారాధన చేసి , భక్తిప్రపత్తులతో రుద్రాభిషేకం చేస్తారు. శివపార్వతుల కల్యాణం చేస్తారు.

రోజంతా పరమేశ్వరుని ప్రార్థనలతో , చింతనలో గడిపి రాత్రి జాగారం చేస్తారు.

శివరాత్రి పర్వదినానికి ఉపవాసం, జాగారం ముఖ్యం.

అసలు శివరాత్రి విశిష్టత ఏమిటి ?

ఆ రోజు ఉపవాసం ఎందుకుంటారు ? జాగారం ఎందుకు చేస్తారు ?

జాగారం ఎవరు , ఎప్పుడు ప్రారంభించారు ?

అంటే దానికి ఒక కథ ఉంది.

అమృతం కోసం దేవదానవులు క్షీరసాగర మథనం చేశారు.

అప్పుడు అమృతం కంటే ముందు హాలాహలం పుట్టింది.

హాలాహలాన్ని అలాగే విడిచిపెట్టేస్తే అది ముల్లోకాలనూ దహించేసే ప్రమాదం ఉండటంతో దేవదానవులందరూ భయాందోళన చెందారు.

హాలాహలం బారి నుంచి లోకాలను రక్షించాలంటూ మహాదేవుడైన శంకరుడిని శరణు వేడారు.

లోక రక్షణ కోసం ఆ గరళాన్ని తానే మింగి , గొంతులో బంధించి అలా గరళకంఠుడయ్యాడు.

హాలాహల ప్రభావానికి శివుడి కంఠం కమిలి , నీలంగా మారడంతో నీలకంఠుడిగా పేరుపొందాడు.

గరళాన్ని గొంతులో బంధించడం వల్ల అది శివునిలో విపరీతమైన తాపాన్ని పుట్టించసాగింది.

ఆ తాపాన్ని తగ్గించుకోవడానికి క్షీరసాగర మథనంలో పుట్టిన చంద్రుడిని తలపై ఉంచుకున్నాడు.

నిరంతర తాపోపశమనం కోసం గంగను కూడా నెత్తిన పెట్టుకున్నాడు.

అయినా , శివుడిని హాలాహల తాపం ఇబ్బంది పెడుతూనే ఉంటుందట.

అందుకే భక్తులు నిత్యం శివలింగానికి అభిషేకం చేస్తూ ఉంటారు.

హాలాహలం మింగినప్పుడు దాని ప్రభావానికి శివుడు మూర్ఛిల్లాడట.

ఆందోళన చెందిన దేవతలు శివుడికి మెలకువ వచ్చేంత వరకు జాగారం చేశారట.

అందుకే ఏటా మాఘ బహుళ చతుర్దశి నాడు వచ్చే మహాశివరాత్రి రోజున భక్తులు ఉపవాసం చేసి , జాగారం ఉంటారు

జాగారం ఉన్న సమయంలో శివనామ సంకీర్తనతోనూ , జప ధ్యానాలతోనూ కాలక్షేపం చేస్తారు.

ఇదంతా మహాశివరాత్రి పర్వదినానికి గల పౌరాణిక నేపథ్యం. నిజానికి శివారాధన పురాణాలకు ముందు నుంచే ఉనికిలో ఉంది.

క్రీస్తుపూర్వం 3వేల ఏళ్ల నాడే సింధులోయ నాగరికత విలసిల్లిన కాలంలో శివుడిని పశుపతిగా ఆరాధించేవారు.

క్రీస్తుపూర్వం 1500-1200 నాటికి చెందిన రుగ్వేద శ్లోకాలలో రుద్రుడి పేరిట శివుని ప్రస్తావన కనిపిస్తుంది.

క్రీస్తుపూర్వం నాలుగో శతాబ్దికి చెందిన శ్వేతాశ్వతర ఉపనిషత్తులో శైవమత సిద్ధాంతాల ప్రస్తావన కనిపిస్తుంది.

ఈ ఉపనిషత్తు భగవద్గీత కంటే మునుపటిది.

అయితే , ప్రస్తుతం వ్యాప్తిలో ఉన్న శైవారాధన పద్ధతులు , సంప్రదాయాలు మాత్రం క్రీస్తుపూర్వం 200 నుంచి క్రీస్తుశకం 100 సంవత్సరాల మధ్య ప్రారంభమై ఉంటాయని గావిన్ ఫ్లడ్ వంటి చరిత్రకారుల అంచనా.

శివారాధనలో మూర్తి రూపం , లింగరూపంలోనూ పూజిస్తారు. లింగ రూపమే ప్రధానమైనది. ప్రతి లింగంలోనూ శివుని జ్యోతి స్వరూపం వెలుగుతుందని నమ్మకం. వీటిలో ద్వాదశ జ్యోతిర్లింగాలు ప్రధానమైనవి. మహాశివరాత్రి పర్వదినాన శివాలయాల్లో భక్తుల రద్దీ కనిపిస్తుంది.

అభిషేకాలు , పూజలతో పరమశివుని ఆరాధిస్తారు. దేశంలోని 12 శివుని ప్రసిద్ధ ఈ విశిష్ట దినాన రోజంతా ప్రత్యేక పూజలు జరుపుతారు.

రాత్రి కూడా దేవాలయాలు తెరిచే ఉంటాయి. పూజలు , భజనలతో శివనామం మారుమోగుతుంటుంది. ఈ పర్వదినాన లింగాష్టకం , శివ పంచాక్షరి జపిస్తారు. దీపారాధన చేసి , భక్తిప్రపత్తులతో రుద్రాభిషేకం చేస్తారు. శివపార్వతుల కల్యాణం చేస్తారు. రోజంతా పరమేశ్వరుని ప్రార్థనలతో , చింతనలో గడిపి , రాత్రి జాగారం చేస్తారు. శివరాత్రి పర్వదినానికి ఉపవాసం , జాగారం ముఖ్యం.

# రక్తదానం ప్రాణదానంతో సమానం



**విజయనగరం:** రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని రాష్ట్ర విద్యా శాఖామంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. చీపురుపల్లిలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో కొత్తగా ఏర్పాటు చేసిన బ్లడ్ బ్యాంకును ఆయన మంగళవారం ప్రారంభించారు. అరవిందో ఫార్మా ఫౌండేషన్ సమకూర్చిన రూ.90లక్షలు సిఎస్ఆర్ నిధులతో ఈ బ్లడ్‌బ్యాంకును నిర్మించారు. అవసరమైన పరికరాలను కూడా అందజేశారు. సామాజిక బాధ్యత నిధులతో బ్లడ్‌బ్యాంకును నిర్మించిన అరబిందోను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. అరబిందో చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఈ బ్లడ్ బ్యాంకు వల్ల ఏడాదికి సుమారు 3వేల మందికి సకాలంలో రక్తాన్ని అందించి ప్రాణాలు నిలిపేందుకు ఆస్కారం కలుగుతుందని చెప్పారు.

ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపి బెల్లాన చంద్రశేఖర్, డిసిహెచ్ఎస్ గౌరీశంకర్, ఆర్‌డిఓ బి.శాంతి, జెడ్‌పిటిసి వలిరెడ్డి శిరీష, ఆసపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాయక్, అరబిందో ఫార్మా ఫౌండేషన్ వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.నిత్యానందరెడ్డి, డైరెక్టర్ పి.శరత్ చంద్రారెడ్డి, రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షులు కెఆర్‌డి ప్రసాద్, కార్యదర్శి కె.సత్యం, మేనేజింగ్ కమిటీ సభ్యులు బివి గోవిందరాజులు, రెడ్డి రమణ, సర్పంచ్ ఎం.సుధారాణి తదితర స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# మార్గ మధ్యలో మొరాయించిన ఆర్టీసీ బస్సు




**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** విశాఖ నుంచి భద్రాచలం వెళ్లే ఏపీఎస్ ఆర్టీసీ బస్సు సర్వీస్ మరమ్మతులకు గురై సోమవారం లోతుగెడ్డ జంక్షన్, కృష్ణాపురం గ్రామాల సమీపంలో మొరాయించింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విశాఖ నుంచి చింతపల్లి మీదుగా గూడెం కొత్త వీధి, సీలేరు, డొంకరాయి, మోతుగూడెం, చింతూరు, భద్రాచలం మీదుగా హైదరాబాదు వెళ్లే బస్సులు తరచూ మరమ్మతులకు గురవుతూ దట్టమైన అటవీ ప్రాంతాలలో ఆగిపోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. మరమ్మతులకు గురైన ఏపీఎస్ఆర్టీసీ బస్సు సర్వీస్ లను ఈ మార్గం లో నడపడం ప్రమాద భరితమని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# తితిదే కాలేజీల్లో జేఎల్ పోస్టులకు దరఖాస్తులు



తిరుమల: తిరుపతిలోని తిరుమల, తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నడిచే పలు విద్యా సంస్థల్లో లెక్చరర్ పోస్టుల భర్తీకి గతేడాది డిసెంబర్ 31న నోటిఫికేషన్ విడుదలైన విషయం తెలిసిందే. తితిదేకు చెందిన వివిధ డిగ్రీ కళాశాలలు/ఓరియంటల్ కాలేజీల్లో 49 లెక్చరర్ల పోస్టులు తితిదే జూనియర్ కాలేజీల్లో 29 జూనియర్ లెక్చరర్ల ఉద్యోగాలను శాశ్వత ప్రాతిపదికన APPSC ఆధ్వర్యంలో నియమించనున్నారు. అయితే, తొలుత జూనియర్ లెక్చరర్ పోస్టులకు నేటినుంచి (మార్చి5) ఆన్‌లైన్ దరఖాస్తులు మొదలయ్యాయి. డిగ్రీ లెక్చరర్ పోస్టులకు 8 నుంచి అప్లై చేసుకోవచ్చు. అభ్యర్థులు తమ దరఖాస్తులను ఏపీపీఎస్సీ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొంది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, హిందూ మతానికి చెందిన అభ్యర్థులు మాత్రమే ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలి.

జూనియర్ లెక్చరర్ ఉద్యోగాలకు మార్చి 5 నుంచి మార్చి 25 అర్ధరాత్రి 11.9గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. డిగ్రీ లెక్చరర్ పోస్టులకు మార్చి 7 నుంచి మార్చి 27 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.

వయో పరిమితి: జులై 1, 2023 నాటికి అభ్యర్థుల వయస్సు 18 నుంచి 42 ఏళ్ల మధ్య ఉండాలి. రిజర్వేషన్ల ఆధారంగా వయో సడలింపు ఇచ్చారు.

జూనియర్ లెక్చరర్ ఉద్యోగాలకు మాస్టర్స్ డిగ్రీలో కనీసం 55 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించినవారు అర్హులు.

ఈ పోస్టులకు సబ్జెక్టుల వారీగా ఖాళీలను పరిశీలిస్తే.. బోటనీ- 4, కెమిస్ట్రీ- 4, సివిక్స్- 4, కామర్స్- 2, ఇంగ్లిష్- 1, హిందీ- 1, హిస్టరీ- 4, మ్యాథమెటిక్స్- 2, ఫిజిక్స్- 2, తెలుగు- 3, జువాలజీ- 2 చొప్పున మొత్తం 29 పోస్టులు ఉన్నాయి.

డిగ్రీ లెక్చరర్ పోస్టులకు మంచి అకడమిక్ రికార్డుతో పాటు 55శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీలో ఉత్తీర్ణత సాధించి ఉండాలి. దీంతోపాటు నెట్/స్లెట్ అర్హత తప్పనిసరి.

సబ్జెక్టుల వారీగా ఖాళీలను పరిశీలిస్తే.. బోటనీ- 3, కెమిస్ట్రీ- 2, కామర్స్- 9, డెయిరీ సైన్స్- 1, ఎలక్ట్రానిక్స్- 1, ఇంగ్లిష్- 8, హిందీ- 2, హిస్టరీ- 1, హోమ్ సైన్స్- 4, ఫిజికల్ ఎడ్యుకేషన్- 2, ఫిజిక్స్- 2, పాపులేషన్ స్టడీస్- 1, సంస్కృతం- 1, సంస్కృత వ్యాకరణం- 1, స్టాటిస్టిక్స్- 4, తెలుగు- 3, జువాలజీ- 4 పోస్టుల చొప్పున ఉన్నాయి.

దరఖాస్తు రుసుం: ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులు, ఎక్స్-సర్వీస్ మెన్ అభ్యర్థులకు రూ.250. ఇతరులకైతే రూ.370.

వేతనం: జూనియర్ లెక్చరర్లకు రూ.57,100- రూ.1,47,760బీ డిగ్రీ లెక్చరర్లకు రూ.61,960- రూ.1,51,370 చొప్పున నెలవారీ వేతనం అందజేస్తారు.

ఎంపిక ప్రక్రియ: రాత పరీక్ష (కంప్యూటర్ ఆధారిత పరీక్ష), ధ్రువపత్రాల పరిశీలన ఆధారంగా ఈ పోస్టులకు ఎంపిక చేస్తారు.

## ఎంపీ టికెట్ కోసమే వివేకాను హతమార్చారు..
## నా భార్యను బెదిరించారు: దస్తగిరి



మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో అప్రూవర్ గా మారిన దస్తగిరి సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజకీయ కుట్రలో భాగంగానే వివేకాను దారుణంగా హత్య చేశారని చెప్పారు. కడప ఎంపీ టికెట్ కోసం హతమార్చారని తెలిపారు. కడపలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కడప జైల్లో ఉన్నప్పుడు చైతన్య రెడ్డి తనను ప్రలోభాలకు గురి చేశాడని చెప్పారు. ఆ సమయంలో జైల్లోని సీసీ ఫుటేజీని బయటకు తీయాలని డిమాండ్ చేశారు. జైల్లో సీసీ కెమెరాలు పని చేసేలా చూసే బాధ్యత జైలు అధికారులదే అని చెప్పారు. కడప జైల్లో ప్రలోభాలపై ఎస్పీ, సీబీఐ ఎస్పీలకు లేఖ రాశానని తెలిపారు. తనను చైతన్య ప్రలోభాలకు గురి చేయడంపై మీడియాలను ఆశ్రయించాలని తన భార్యకు చెప్పానని అన్నారు. జైలు అధికారులు కూడా తనను ప్రలోభాలకు గురి చేసే ప్రయత్నం చేశారని చెప్పారు. పులివెందుల కౌన్సిలర్ రాజశేఖర్ రెడ్డి కూడా తన భార్యను బెదిరించారని మండిపడ్డారు.

# నియంత్రించబడిన రైళ్ల వివరాలు

దక్షిణ మధ్య రైల్వేలోని గుంతకల్ డివిజన్‌లో ఎయిర్‌కాన్‌కోర్స్ గిర్డర్‌లను ప్రారంభించడం కోసం తిరుపతి స్టేషన్ యొక్క ప్రధాన అప్‌గ్రేడేషన్ కోసం రోలింగ్ బ్లాక్ ప్రోగ్రామ్ కారణంగా ఈ క్రింది రైళ్లు క్రింద ఇవ్వబడిన వివరాల ప్రకారం నియంత్రించబడతాయి.

**రైలు మళ్లింపు:** - 1. రైలు నెం. 12890 SMVT బెంగళూరు - టాటానగర్ Jn ఎక్స్‌ప్రెస్ SMVT బెంగళూరు నుండి 11.03.2024 %డ% 18.03.2024 తేదీలలో కాట్పాడి - అరక్కోణం Jn - రేణిగుంట మీదుగా మళ్లించబడిన మార్గంలో నడుస్తుంది. స్టాపేజ్‌లు తిరుపతిని తొలగించాయి

2. రైలు నం. 12836 SMVT బెంగళూరు - హటియా SF ఎక్స్‌ప్రెస్ SMVT బెంగళూరు నుండి 12.03.24, 14.03.24, 19.03.24 & 21.03.24 తేదీలలో కాట్పాడి - అరక్కోణం Jn - రేణిగుంట మీదుగా దారి మళ్లించిన మార్గంలో నడుస్తుంది. స్టాపేజ్‌లు చిత్తూరు & తిరుపతిని తొలగించాయి

3. రైలు నం. 22852 మంగళూరు సెంట్రల్ - సంత్రాగచ్చి వివేక్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ 16.03.24న మంగుళూరు సెంట్రల్ నుండి బయలుదేరి కాట్పాడి - అరక్కోణం Jn - రేణిగుంట మీదుగా మళ్లించిన మార్గంలో నడుస్తుంది. స్టాపేజ్‌లు చిత్తూరు & తిరుపతిని తొలగించాయి

**రైళ్ల రీషెడ్యూల్ :-**

1. రైలు నం. 22707 విశాఖపట్నం - తిరుపతి డబుల్ డెక్కర్ ఎక్స్‌ప్రెస్ విశాఖపట్నం నుండి 11.03.2024న 23:00 గంటలకు బయలుదేరుతుంది, 12.03.2024న 00.30 గంటలకు బయలుదేరుతుంది.

ప్రజలు మార్పులను గమనించి తదనుగుణంగా వ్యవహరించాలని అభ్యర్థించారు.

# జిల్లా పరిషత్ యాజమాన్యంతో చర్చలు సఫలం



## ఏపీటీఎఫ్ ధర్నా తాత్కాలికంగా వాయిదా

**శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్):** జిల్లా పరిషత్ యాజమాన్యం లోని ఉపాధ్యాయుల పిఎఫ్ సమస్యలపై ఏపీటీఎఫ్ మార్చ్ ఆరో తేదీన అనగా రేపు ధర్నా చేస్తామని ధర్నా నోటీసు ఇచ్చిన విషయం విదితమే. దీనిపై జడ్పీ డిప్యూటీ సీఈఓ ఆర్ వెంకట రామన్ గారు ఏపీటీఎఫ్ ధర్నా నోటిస్ పై సమాధానాలు ఇస్తూ ఈరోజు సాయంత్రం నాలుగు గంటలకు చర్చలకు పిలిచారు.

మనం పిఎఫ్ సిప్పులు ఆన్లైన్లో రావడం లేదు. కనుక మాన్యువల్ గా ఇవ్వాలని కోరాము. దీనికి సమాధానంగా 2022 - 23 వరకు స్లిప్పులను ఏప్రిల్ 30వ తేదీ లోగా ఇస్తామని అంగీకరించారు. రెండో డిమాండ్ ఉపాధ్యాయుల అందరి పిఎఫ్ ఖాతాలను ఆన్లైన్లో పొందుపరచాలి ఆన్లైన్ విధానాన్ని పునరుద్ధరించాలి. దీనికి సమాధానంగా ఈ విషయంపై ప్రభుత్వానికి నివేదిస్తున్నామని, మరలా నివేదిస్తామని తెలియజేశారు. మూడవ డిమాండ్ ఉపాధ్యాయులు లోన్లు మరియు పార్ట్ ఫైనల్ దరఖాస్తు పెట్టుకున్న 20 రోజుల్లో సిఎఫ్ఎంఎస్ కు పంపించాలని డిమాండ్ చేశాం దీనికి సమాధానం 20 రోజుల్లో పంపిస్తామని అంగీకరించారు. నాలుగవ డిమాండ్ మరణించిన ఉపాధ్యాయులకు బూస్టర్ స్కీమ్ పునరుద్ధరించాలి .దీనికి సమాధానం ప్రభుత్వం దీనికి సంబంధించిన నిధులు మంజూరు చేయడం లేదు ప్రభుత్వానికి లేఖ రాస్తాము అని తెలియజేశారు. కారుణ్య నియామకాలకు సంబంధించిన దరఖాస్తుల మేరకు త్వరగా పోస్టుఇవ్వాలని వాటి వివరాలు నోటీసు బోర్డులో పెట్టాలని డిమాండ్ చేసాము. దీనికి సమాధానంగా నోటీస్ బోర్డ్ లో పెడతామని అంగీకరించారు. ఆరవ డిమాండ్ జిల్లాల విభజన జరిగిన తర్వాత మన్యం మరియు విజయనగరం జిల్లాలలో విలీనమైన మండలాల ఉపాధ్యాయుల ఖాతాలను ఆయా జిల్లాలకు బదిలీ చేయాలి. దీనికి సమాధానంగా మన్యం జిల్లాతో విలీనమైన పాలకొండ నియోజకవర్గ మండలాలకు సంబంధించిన ఉపాధ్యాయుల సమస్య పరిష్కారమైంది. విజనగరం జిల్లాతో విలీనమైన రాజాం నియోజకవర్గ మండలాల సమస్యకు సంబంధించి, ప్రభుత్వానికి నివేదించాం. త్వరలోనే దాన్ని పరిష్కరిస్తామని తెలియజేశారు. బి పద్మావతి గారి జిపిఎఫ్ ఎకౌంటు లో జమ కావలసిన పి ఆర్ సి అరియర్ జడ్పీ పిఎఫ్ ఖాతాలో జమైన మొత్తం ఆల్టర్నేటివ్ మెమొరాండం పెట్టడం జరిగిందనీ త్వరలో పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ చర్చల సారాంశంపై చర్చల్లో పాల్గొన్న జిల్లా సబ్ కమిటీ సభ్యులు మరియు రాష్ట్ర కౌన్సిలర్లు బయటకు వచ్చి సమగ్రంగా చర్చించి ఈ సమస్యల పరిష్కారానికి పిఎఫ్ కార్యాలయం సానుకూలంగా స్పందించినందున రేపటి ధర్నాను తాత్కాలికంగా వాయిదా వేయడమైనది. ఈ చర్చల్లో జిల్లా శాఖ అధ్యక్షులు ఎం మదన్మోహన్ ప్రధాన కార్యదర్శి ఎస్ వి అనిల్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు పి అప్పల నాయుడు, బి దిల్లేశ్వరరావు, బి నేతాజీ కార్యదర్శులు చావలి శ్రీనివాస్ డి రామ్మోహన్, వి నవీన్ కుమార్, పి తిరుమల రావు రాష్ట్ర కౌన్సిలర్లు బి చంద్రశేఖర్ మరియు బి అప్పలనాయుడు సదాశివుని శంకర్రావు తదితరులు పాల్గొన్నారు. పీఎఫ్ కార్యాలయం నుండి డిప్యూటీ సీఈఓ ఆర్ వెంకట రామన్ గారు, ఏవో రామలింగేశ్వరరావు గారు, పిఎఫ్ ఆడిట్ ఆఫీసర్ మరియు అన్ని సెక్షన్ల సూపరింటెండెంట్ లు పాల్గొన్నారు. రేపు అనగా మార్చి ఆరో తేదీ జిల్లా పరిషత్ కార్యాలయం ముందు ధర్నా వాయిదా వేయడం అయినది అని ఇందుమూలముగా పత్రికలకు ప్రకటన విడుదల చేశారు.

# టమాటాలకు బదులు ఇవి వాడి చూడండి



టమాట ధర రోజురోజుకూ పెరుగుతోంది. వర్షాభావంతో టమాటా సరఫరా లేకపోవడంతో అలాంటి పరిస్థితి నెలకొంది. టమాటా ధర పెరగడంతో సామాన్యులు నిత్యం వంటలో టమాటాను వినియోగించుకో లేకపోతున్నారు. కానీ భారతీయ వంటలలో టమోటాలు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. భారతీయ వంటకాలకు ప్రత్యేకమైన రుచి రావడానికి టమోటాలు కూడా ప్రధాన కారణం.

అలాంటి టమాటాలు నేడు అధిక ధరకు అమ్ముడ వుతున్నందున అందరూ అంత డబ్బు చెల్లించి టమాటాను వంటల్లో విరివిగా ఉపయోగించలేరు. మరికొంత మందికేమో టమోటాలు కూడా కొనలేని పరిస్థితి. అటువంటి పరిస్థితిలో టమోటాలకు ఉత్తమ ప్రత్యామ్నాయం ఏమిటో తెలుసుకొని వాటిని ఉపయోగించడం తెలివైనది.

ఎర్ర మిరపకాయలు (ఎర్ర క్యాప్సికమ్) : టమోటాలకు మంచి ప్రత్యామ్నాయం ఎర్ర మిరపకాయలు. మీరు రోజూ శాండ్‌విచ్‌లు మరియు సలాడ్‌లు తినేవారైతే, వాటిలో టమోటాలకు బదులుగా రెడ్ బెల్ పెప్పర్‌లను (ఎర్ర క్యాప్సికవమ్‌ను) ఉపయోగించవచ్చు మరియు అవి వండినప్పుడు టొమాటో లాంటి రంగు మరియు ఆకృతిని కలిగి ఉంటాయి. అదనపు రుచి కోసం, ఎర్ర మిరపకాయ పేస్ట్ లేదా ఎర్ర మిరపకాయలను చక్కెర, నిమ్మరసం మరియు ఉప్పుతో కలిపి టమోటాలకు ప్రత్యామ్నాయంగా ఉపయో గించవచ్చు.

**పెరుగు:** భారతీయ వంటలలో టమోటాలకు పెరుగు ఒక గొప్ప ప్రత్యామ్నాయం. ఈ పెరుగు గ్రేవీకి మందాన్ని మరియు సరైన మొత్తంలో పుల్లని రుచిని ఇస్తుంది. కాబట్టి టొమాటోలను వంటలో ఉపయోగించలేమని ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఉడుకుతున్నప్పుడు చివర్లో కాస్త పెరుగు వేయాలి.

**పసుపు గుమ్మడికాయ:** ప్రస్తుత టొమాటో ధరలు మిమ్మల్ని షాక్‌కి గురి చేసి ఉండవచ్చు. కానీ ఈ టమోటాకు ఉత్తమ ప్రత్యామ్నాయం గుమ్మడికాయ. ముఖ్యంగా గుమ్మడికాయను గుజ్జు రూపంలో కలపాలి. ఇది డిష్‌కి కొద్దిగా తీపి మరియు క్రీము ఆకృతిని ఇస్తుంది.

**టొమాటో కెచప్:** ఈ ప్రత్యామ్నాయాన్ని అన్ని వంటలలో ఉపయోగించ లేనప్పటికీ, టొమాటో కెచప్‌ను వంటలో కొంత తీపి అవసరమయ్యే చోట ఉపయోగించవచ్చు. శాండ్‌విచ్ చేసేటప్పుడు మీరు దీని పొరను కూడా జోడించవచ్చు. ఇది శాండ్‌విచ్‌కు టమోటా రుచిని ఇస్తుంది.

**వెనిగర్:** టమోటాల తర్వాత, ప్రత్యేకమైన పుల్లని రుచి కలిగిన ఏకైక పదార్థం వెనిగర్ మరియు యాపిల్ సైడర్ వెనిగర్‌లు యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంటాయి. వెనిగర్ రోగనిరోధక శక్తిని పెంచుతుంది, పేగు ఇన్ఫెక్షన్లతో పోరాడుతుంది మరియు జీర్ణక్రియకు మద్దతు ఇస్తుంది.

**చింతపండు**: టొమాటో తర్వాత పుల్లని ఆహార పదార్థాలలో చింతపండు రెండవ స్థానంలో ఉంది. చింతపండు రుచి టొమాటో రుచిని పోలి ఉంటుంది. కాబట్టి మీరు ఉడికించేటప్పుడు, స్ట్యూస్ మరియు ఫ్రైలలో టమోటాలకు బదులుగా చింతపండును ఉపయోగించడం మంచిది.

**యాలకుల పొడి:** టొమాటోలకు పుల్లటి రుచి ఉన్నట్లే, యాలకుల పొడి పుల్లని రుచిని కలిగి ఉంటుంది. మీ ఇంట్లో టమోటాలు లేనప్పుడు, ఆహారంలో కొంచెం యాలకుల పొడిని జోడించడం వల్ల ఆహారానికి రుచి వస్తుంది.

**చీజ్:** టొమాటోలు మరియు చీజ్ రెండూ డిష్‌కి అద్భుతమైన రుచిని అందిస్తాయి. మీరు శాండ్‌విచ్‌లు లేదా సలాడ్‌లను తయారు చేస్తున్నప్పుడు, మీకు టొమాటో లాంటి ఫ్లేవర్ కావాలంటే, కొంచెం తురిమిన చీజ్ జోడించండి. ఇది శాండ్‌విచ్ లేదా సలాడ్ రుచిని అద్భుతంగా చేస్తుంది.

# ఒంటి నొప్పులకు వంటింటి ఉపశమనం



కొన్నిసార్లు శరీర నొప్పులు సర్వసాధారణం. కానీ మెడ మరియు కీళ్ల నొప్పులు మీకు చాలా ఇబ్బందిని కలిగిస్తాయి. మన శరీరంలోని ఏ భాగానైనా నొప్పి అనిపించినప్పుడల్లా తక్షణ ఉపశమనం కోసం మనం తరచుగా మాత్రలు తీసుకుంటాము. సూచించిన నొప్పి మందులు తీసుకోవడం ఉపయోగకరంగా ఉంటుంది.

అయితే మీరు మీ స్వంత వంటగది నుండి నొప్పిని ఎదుర్కోవటానికి కొన్ని ఇంటి వైద్యాన్ని ప్రయత్నించవచ్చు. ఎందుకంటే ఎక్కువ మాత్రలు వేసుకోవడం ఆరోగ్యానికి మంచిది కాదు. కొన్నిసార్లు ఇది మీకు దుష్ప్రభావాలను కలిగిస్తుంది. కానీ, సహజ ఉత్పత్తులు మీకు ఎటువంటి దుష్ప్రభావాలను కలిగించవు.

సహజ నివారణలు మన శరీరానికి అద్భుతాలు చేస్తాయి మరియు దీర్ఘకాలంలో దుష్ప్రభావాలను కలిగించే యాంటీ బయాటిక్స్ తీసుకోవడం నుండి మనలను కాపాడతాయి.

**అల్లం:** ఆయుర్వేద మరియు ఇంటి వైద్యంలో ఉపయోగించే ముఖ్యమైన పదార్థం. నొప్పి నివారణకు ఉపయోగిస్తారు, అల్లం యాంటీ ఇన్ఫ్లమేటరీ ఏజెంట్‌గా పనిచేస్తుంది. ఇది శరీరంలో మొత్తం వాపును తగ్గించడంలో సహాయపడుతుంది. వికారం మరియు చలన అనారోగ్యానికి చికిత్స చేయడంలో సహాయ పడటమే కాకుండా, ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో మరియు కణాల పెరుగుదలను ప్రోత్సహించడంలో కూడా సహాయపడుతుంది.

పంటి నొప్పి, కీళ్ల నొప్పులకు అల్లం మంచి ఉపశమనాన్ని అందిస్తుంది. గట్ హెల్త్ పరంగా, ఇది జీర్ణ చలన శీలతను పెంచ డానికి మరియు మలబద్ధకం నుండి ఉపశమనానికి సహాయ పడుతుంది. కాబట్టి నొప్పిని తగ్గించడంలో సహాయపడటమే కాకుండా, అల్లం మీ బరువును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది.

పసుపు: భారతీయ వంటలలో పసుపు చాలా ప్రసిద్ధమైన మసాలా. పసుపులో వివిధ ఔషధ గుణాలు ఉన్నాయి మరియు వివిధ ఆరోగ్య సమస్యలను నయం చేయడంలో సహాయ పడుతుంది. పసుపులో ఉండే ప్రధాన పదార్థమైన కర్కుమిన్ నొప్పిని తగ్గించే గుణాలను కలిగి ఉంటుంది. రోగనిరోధక శక్తిని పెంచడానికి మీ రోజువారీ వంటలలో పసుపును ఉపయోగించడం మర్చిపోవద్దు.

శోథ నిరోధక ఆహారంగా పసుపు రుమటాయిడ్ ఆర్థరైటిస్, శస్త్రచికిత్స అనంతర వాపు, క్రోన్'స్ వ్యాధి, వ్రణోత్పత్తి పెద్దప్రేగు శోథ, ప్రకోప ప్రేగు సింద్రోమ్ మరియు కడుపు పూతల చికిత్సలో సహాయపడుతుంది. అలాగే, ఇది కాలేయ పనితీరును పెంచడంలో సహాయపడుతుంది మరియు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది.

**పుల్లని చెర్రీ:** ఫైటోన్యూట్రియెంట్స్, ఆర్గానిక్ యాసిడ్స్ మరియు అనేక కెరోటినాయిడ్స్ యొక్క పవర్‌హౌస్‌గా చెర్రీస్ అధిక యాంటీఆక్సిడెంట్ కంటెంట్‌ను కలిగి ఉంటాయి. అలాగే, ఇందులో పొటాషియం, విటమిన్ సి మరియు మెలటోనిన్ ఉన్నాయి. చెర్రీస్ తీసుకోవడం వల్ల మెడ నొప్పి మరియు కీళ్ల నొప్పులు తగ్గుతాయి. రాత్రిపూట నిద్రించడానికి చెర్రీ రసాన్ని తీసుకోవడం వల్ల మీరు మంచి నిద్రను పొందవచ్చు.

**కారవే విత్తనాలు** : కారవే గింజలు జీర్ణ క్రియను మెరుగుపరచడంలో సహాయ పడతాయి మరియు అజీర్ణం, ఉబ్బరం మరియు అపానవాయువు వల్ల కలిగే నొప్పిని నియంత్రిస్తాయి. ఈ విత్తనాలతో తయారు చేసిన టీ చిన్న ప్రేగులలో బ్యాక్టీరియా పెరుగుదలతో బాధపడేవారికి ప్రయోజన కరంగా ఉంటుంది.

**పుదీనా నూనె:** ప్రకోప ప్రేగు సింద్రోమ్‌తో బాధపడుతున్న వ్యక్తులకు పిప్పరమెంటు నూనె ఒక అద్భుతమైన నొప్పి నివారిణి. కానీ, మీకు యాసిడ్ రిఫ్లక్స్ సమస్య ఉంటే మీరు దానిని ఉపయోగించకుండా ఉండాలి. అలాగే, మీకు కీళ్లు మరియు మెడ నొప్పి ఉంటే మీరు పిప్పరమెంటు నూనెను విస్తారంగా ఉపయో గించవచ్చు.

ఒరేగానో నూనె: ఒరేగానో ఆయిల్ ఒక యాంటీమైక్రోబయల్ ఏజెంట్. జీర్ణ సమస్యలకు బాగా పనిచేసే ఒరేగానో నూనెను అద్భుతమైన సప్లిమెంట్‌గా ఉపయోగించవచ్చు. ఇది వాపు, కండరాల నొప్పులు మరియు గ్యాస్ట్రిక్ సమస్యల వల్ల కలిగే నొప్పిని తగ్గిస్తుంది. ప్రయోజనకరమైన బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహించడంతో పాటు, ఒరేగానో నూనెను నొప్పి నివారణగా కూడా ఉపయోగిస్తారు.

**లావెండర్ ఎసెన్షియల్ ఆయిల్:** లావెండర్ ఎసెన్షియల్ ఆయిల్ సహజంగా నొప్పిని తగ్గిస్తుంది. లావెండర్ ఆయిల్ నొప్పిని తగ్గించడానికి, బాగా నిద్రించడానికి మరియు ఆందోళన యొక్క ఏవైనా లక్షణాలను తగ్గించడానికి ఉపయోగించవచ్చు. లావెండర్ ఎసెన్షియల్ ఆయిల్ పీల్చడం వల్ల మైగ్రేన్‌లతో సంబంధం ఉన్న నొప్పి నుండి ఉపశమనం పొందవచ్చు.

పై పదార్థాలన్నీ సహజసిద్ధమైనవే. నొప్పి అధికంగా మరియు దీర్ఘకాలికంగా కొనసాగితే, వెంటనే వైద్య సహాయం తీసుకోవడం మంచిది. నొప్పి తగ్గడానికి వైద్యులు సూచించిన మందులు తీసుకోండి. నొప్పి సాధారణంగా ఉన్నప్పుడు మీరు ఈ సహజ నివారణలను ఉపయోగించవచ్చు.

# భోజనాలకు 4 ఆకులు



పూర్వ కాలంలో లోహపు పాత్రలు కనిపెట్టకముందు. ప్రజలు తమ భోజనాల కోసం ఆకులను ఉపయోగించేవారు. క్రమంగా బంగారం, వెండి, రాగి, ఇత్తడి, కాంస్య, తరువాత ఉక్కు వంటి వివిధ లోహాలతో పాత్రలను తయారు చేయడం నేర్చుకున్నారు. ఆయుర్వేదం కూడా ఆకులలో తినడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తుంది. పురాతన కాలం నుండి ఆకులలో ఆహారం తినడం ఆరోగ్యానికి మంచిదని, ఆర్థికంగా కూడా మంచిదని చెబుతున్నారు. పూజలు, వివాహం, శుభకార్యాలు, ఎలాంటి విందు భోజన కార్యక్రమాలు జరిగినా కూడా ప్రజలు ఈ ఆకుల్లోనే తినేవారు.

ముఖ్యంగా అరటి ఆకులను ఎక్కువగా ఉపయోగిస్తారు. కానీ, భోజనాల కోసం అరటి ఆకులే కాకుండా మరిన్ని ఆకులు కూడా ఉన్నాయని మీకు తెలుసా? అలాంటి ఆకుల్లో ఆహారాన్ని తినడం, వడ్డించటం కూడా పవిత్రమైనదిగా, ఆరోగ్యకరమైనదిగా పరిగణి స్తున్నారు ఆరోగ్య, ఆయుర్వేద నిపుణులు. అలాంటి ఆకుల గురించి ఇక్కడ తెలుసుకుందాం.

**అరటి ఆకు:** నేటికీ దక్షిణ భారతదేశంలోని అనేక ప్రాంతాలలో అరటి ఆకులో తినడం ఒక నియమం. మీరు సౌత్ ఇండియన్ రెస్టారెంట్‌కి వెళ్ళినప్పుడు, వారు వారి సంప్రదాయం, సంస్కృతి ప్రకారం అరటి ఆకులో భోజనం చేస్తారు. దక్షిణ భారతదేశం కాకుండా అనేక ఇతర ప్రాంతాలలో అరటి ఆకులలో ఆహారం తీసుకుంటారు. ఇది బయోడిగ్రేడబుల్, డిస్పోజబుల్ ప్లేట్ల వినియోగాన్ని తగ్గిస్తుంది కాబట్టి ఇది పర్యావరణ అనుకూల ఎంపిక. అదనంగా అరటి ఆకు సహజమైన మైనపు పూత ఆహారానికి సూక్ష్మమైన రుచిని అందిస్తుంది. అయితే, దాని యాంటీమైక్రోబయల్ లక్షణాలు జీర్ణక్రియలో సమర్థవంతంగా సహాయపడతాయి. మొత్తం ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి.

**మోదుగ ఆకు, టేకు ఆకులు**: మోదుగ, టేకు ఆకులు పరిమాణంలో పెద్దవి, గట్టిగా ఉంటాయి. ఇందులో తినడం చాలా సులభం. మీరు ఈ ఆకులను ఎక్కువగా గ్రామీణ, అటవీ ప్రాంతాలలో చూస్తుంటారు. దీని కలప ఫర్నిచర్ తయారీకి ఉపయోగించబడుతుంది. ఇది అత్యంత ఖరీదైన చెక్కలలో ఒకటి. వీటిని సాధారణంగా పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, బీహార్ ప్రాంతాలలో ఉపయో గిస్తారు. సాల్, టేకు ఆకులు రెండూ సహజ యాంటీ మైక్రోబయల్ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇది ఆహా రంపై హానికరమైన బ్యాక్టీరియా పెరుగు దలను నిరోధించడంలో సహాయపడుతుంది. ఈ ఆకులు ఆహారానికి సూక్ష్మమైన రుచిని అందిస్తాయి. మొత్తం రుచి అనుభవాన్ని మెరుగుపరుస్తాయి. అంతేకాకుండా, సాల్, టేకు ఆకులను ప్లేట్లుగా ఉపయోగించడం పర్యావరణ అనుకూలమైనది. ఎందుకంటే అవి బయోడిగ్రేడబుల్, ప్లాస్టిక్ వ్యర్థాలకు దోహదం చేయవు.

**పలాష్ ఆకు** : పలాష్ ఆకు చాలా పవిత్రమైనది. తినడానికి శ్రేయస్కరం. అంతేకాకుండా దాని ఆకులలో ప్రసాదాన్ని దేవునికి సమర్పించడం చాలా పవిత్రమైనదిగా భావిస్తారు. నేటికీ ఈ పచ్చి ఆకులను సేకరించి వాటితో 'పాత్రవల్లి' తయారు చేసి విక్రయించే వారు చాలా మంది ఉన్నారు. ఈ ఆకు యాంటీ మైక్రోబయల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలతో కూడిన బయోయాక్టివ్ సమ్మేళనాలను కలిగి ఉంటుంది. ఇది జీర్ణక్రియకు సహాయ పడుతుందని, ఆకలిని మెరుగుపరుస్తుందని, మొత్తం శ్రేయస్సును ప్రోత్సహిస్తుందని నమ్ముతారు. అదనంగా, పలాష్ ఆకులను ప్లేట్లుగా ఉపయోగించడం పర్యావరణ అనుకూలమైనది. ఎందుకంటే అవి బయో డిగ్రేడబుల్ మరియు స్థిరంగా ఉంటాయి.

మీకు తామర పువ్వు, ఆకులు బాగా తెలుసు. మీరు తామర పండు లేదా పోఖారా కూడా తినొచ్చు. తామర ఆకుల గురించి మీకు తెలుసా? సాధారణంగా, తామర పువ్వును లక్ష్మీ దేవిని పూజించడానికి ఉపయోగిస్తారు. కానీ ఈ ఆకులు ఆహారాన్ని అందించేందుకు వినియోగించే ప్రాంతాలు కూడా ఉన్నాయి. ఈ ఆకులు వాటి సహజ హైడ్రోఫోబిక్, స్వీయ-శుభ్రపరిచే లక్షణాలకు ప్రసిద్ధి చెందాయి. ఇవి నీటిని తిప్పికొట్టడానికి, ఆహారాన్ని ఉపరితలాలకు అంటుకోకుండా నిరోధించడంలో సహాయపడతాయి. అవి యాంటీ ఆక్సిడెంట్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇది మొత్తం మంచి ఆరోగ్యానికి ఎంతగానో తోడ్పడుతుంది. అంతేకాకుండా, తామర ఆకు యొక్క ప్రత్యేకమైన సువాసన భోజన అనుభవాన్ని మెరుగుపరుస్తుంది!

# ఎర్ర రక్త కణాలను పెంచే 'లిచీ' పండు



లిచీ పండు తిన్న వారికి రక్తహీనత దరిచేరదు. ఎర్ర రక్త కణాల ఉత్పత్తి పెరగడం వల్ల రక్తహీనత ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అంతే కాదు త్వరగా బరువు తగ్గడంలో లీచీ సహాయపడుతుంది. లీచీ పండులో ఫైబర్, వాటర్ కంటెంట్ పుష్కలంగా ఉంటుంది. ఈ స్వీట్ ఫ్రూట్ మన శరీరంలోని అనవసరమైన కొవ్వులను తొలగించి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది.

బయటికి కరుకుగా కనిపించే వ్యక్తులు లీచీ పండులా చాలా మృదుస్వభావం కలిగి ఉంటారు. ఈ పండు చాలా చిన్నదిగా కనిపించినప్పటికీ లీచీలో పెద్ద వ్యాధులను నయం చేసే శక్తి ఉంది. ఇది కేవలం రుచి, సువాసన మాత్రమే కాదు.. అద్భుతమైన పోషకాలను కలిగి ఉంటుంది. ఈ చిన్ని పండులో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది నాడీ వ్యవస్థను బలపరుస్తుంది. ఇది సాధారణ గుండె లయను అందిస్తుంది. లీచీతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై ఒక పరిశోధన జరిగింది. ఈ పరిశోధన లిచీ ఆరోగ్యానికి దివ్యౌషధంగా తేలింది. ఊబకాయం, మధుమేహం, పక్షవాతం, గుండె జబ్బులు, అల్జీమర్స్ వంటి ఆరోగ్య సమస్యలను నివారిస్తుంది. అందుకే లీచీని మన జీవితంలో ముఖ్యమైన భాగంగా చేసుకోవడం ఇప్పుడు చాలా అవసరం.

లిచీ పండులో అద్భుతమైన పోషక విలువలు ఉన్నాయి. ఇందులో మంచి మొత్తంలో ఫైబర్, బి-కాంప్లెక్స్ ఉన్నాయి. ఇది మన జీవక్రియను మెరుగుపరుస్తుంది. అలాగే, లిచీ మన శరీరానికి రక్త ఉత్పత్తికి అవసరమైన పోషకాలను అందిస్తుంది. ఇది ఎర్ర రక్త కణాలు (RBC) ఏర్పడటానికి అవసరమైన మాంగనీస్, మెగ్నీషియం, రాగి, ఇనుమును అందిస్తుంది. లీచీ పండు ప్రయోజనాలు నిజంగా మరే ఇతర పండ్లతో పోల్చలేనివి. మీ ముఖ సౌందర్యాన్ని పెంచే అద్భుత సామర్థ్యం లీచీకి ఉంది. ఈ పండు యాంటీ ఏజింగ్ లక్షణాలను కలిగి ఉంది. ఫ్రీ రాడికల్స్ నుండి మిమ్మల్ని రక్షిస్తుంది. ఇది శరీరానికి అవసరమైన విటమిన్లను అందించడం ద్వారా మీ జుట్టుకు పోషణను అందిస్తుంది. బ్యూటిఫైయింగ్ ప్రక్రియతో పాటు, ఈ అద్భుత పండు దెబ్బతిన్న చర్మాన్ని త్వరగా పునరుద్ధరించగలదు. లీచీ లాంటి చిన్న పండులో ఇన్ని ఆరోగ్య సంపదలు ఎలా ఉంటాయని పరిశోధకులే ఆశ్చర్యపోతున్నారు.

వివిధ పోషకాలతో సమృద్ధిగా ఉండే లిచీ పండ్లలో విటమిన్ సి, ఐరన్‌ను గ్రహించి శరీర సామర్థ్యాన్ని పెంచుతుంది. అందువల్ల లిచీ పండు తిన్న వారికి రక్తహీనత దరిచేరదు. ఎర్ర రక్త కణాల ఉత్పత్తి పెరగడం వల్ల రక్తహీనత ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అంతే కాదు త్వరగా బరువు తగ్గడంలో లీచీ సహాయపడుతుంది. లీచీ పండులో ఫైబర్, వాటర్ కంటెంట్ పుష్కలంగా ఉంటుంది. ఈ స్వీట్ ఫ్రూట్ మన శరీరంలోని అనవసరమైన కొవ్వులను తొలగించి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. వేసవిలో లీచీని తీసుకోవడం వల్ల నీటి శాతం పుష్కలంగా ఉంటుంది. వివిధ ప్రయోజనాలను అందిస్తుంది. జీవక్రియను పెంచుకోవాలనుకునే వారు ఈ ఎర్రటి పండును తీసుకోవడం ద్వారా అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు. లీచీ వేసవిలో లభించే సీజనల్ పండు. లిచీ బరువు తగ్గడానికి ఉత్తమమైన పండు. ఇది శరీరాన్ని చల్లబరుస్తుంది. జీవక్రియ కూడా బలపడుతుంది.

# 'వెల్లుల్లి పాలు' ఎలా తయారు చేసుకోవాలి?



ఉబ్బరం నుంచి మలబద్ధకం, ప్రకోప పేగు సింద్రోమ్ వంటి సమస్యలు ప్రస్తుతం అందరినీ వేధిస్తున్నాయి. లింగ భేదం, వయస్సు భేదంతో సంబంధం లేకుండా అందరినీ ఈ సమస్య వేధిస్తుంది. చురుకైన జీవనశైలి జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో భారీ పాత్ర పోషిస్తుంది. ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థను నిర్వహించడంలో పోషకాహారం చాలా అవసరం. జీర్ణక్రియను మెరుగుపరచడానికి మీరు మీ దినచర్యలో చేర్చుకోగల అనేక ఆయుర్వేద చిట్కాలను నిపుణులు సూచిస్తున్నారు.

జీర్ణవ్యవస్థ అనేది మన శరీరంలో అత్యంత ముఖ్యమైన విధుల్లో ఒకటి. ఇది జీర్ణక్రియకు మాత్రమే కాకుండా మన రోగనిరోధక వ్యవస్థ, మానసిక ఆరోగ్యం, మొత్తం శ్రేయస్సుపై కూడా గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. అయినప్పటికీ, నిశ్చల జీవనశైలి, ఫాస్ట్ ఫుడ్ వినియోగం కారణంగా మన జీర్ణ వ్యవస్థ ఆరోగ్యం ప్రమాదంలో ఉంది. ఉబ్బరం నుంచి మలబద్ధకం, ప్రకోప పేగు సింద్రోమ్ వంటి సమస్యలు ప్రస్తుతం అందరినీ వేధిస్తున్నాయి. లింగ భేదం, వయస్సు భేదంతో సంబంధం లేకుండా అందరినీ ఈ సమస్య వేధిస్తుంది. చురుకైన జీవనశైలి జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో భారీ పాత్ర పోషిస్తుంది. ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థను నిర్వహించడంలో పోషకాహారం చాలా అవసరం. జీర్ణక్రియను మెరుగుపరచడానికి మీరు మీ దినచర్యలో చేర్చుకోగల అనేక ఆయుర్వేద చిట్కాలను నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా వెల్లుల్లి పాలు అనేవి జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తాయి. ఆయుర్వేదంలో వెల్లుల్లిని ఆహారం కంటే ఎక్కువ ఔషధంగా పరిగణిస్తారు.

**వెల్లుల్లి పాలతో ప్రయోజనాలు**

వెల్లుల్లి వల్ల కలిగే మెరుగైన ప్రయోజనాలు చాలా ఉన్నాయి. ముఖ్యంగా గ్యాస్, ఉబ్బరం, పొత్తికడుపు తిమ్మిర, మరియు మలబద్ధకం తగ్గించడంలో చాలా బాగా సహాయపడతాయి. ముఖ్యంగా గుండె జబ్బులు, ఆర్థరైటిస్ ఉన్న రోగులకు చాలా మేలు చేస్తుంది. వెల్లుల్లి పాలు జీర్ణ ఆరోగ్యానికి మేలు చేస్తాయి, ప్రధానంగా వెల్లుల్లిలో ఉండే యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాల కారణంగా వెల్లుల్లి పాలు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. ఈ లక్షణాలు హానికరమైన బ్యాక్టీరియా లేదా శిలీంధ్రాల వల్ల కలిగే కొన్ని జీర్ణశయాంతర అంటువ్యాధులను ఎదుర్కోవడంలో సహాయపడతాయి. ఎల్లిసిన్ వంటి సమ్మేళనాల వల్ల రోగనిరోధక మద్దతు కోసం వెల్లుల్లి పాలు ప్రయోజనకరంగా ఉంటాయి, శ్వాసకోశ ఆరోగ్యానికి సహాయపడతాయి. జలుబు, ఉబ్బసం నుంచి ఉపశమనం పొందుతాయి. ఈ పాలు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. అలాగే కాల్షియం, ప్రొటీన్, విటమిన్లు వంటి అవసరమైన పోషకాలను అందిస్తుంది. ఇది మొత్తం ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. వెల్లుల్లి పాలు సాధారణంగా సురక్షితంగా పరిగణిస్తారు. అయితే లాక్టోస్ అసహనం ఉన్నవారు వీటికి దూరంగా ఉండడం మంచిది. అదనంగా, అంతర్లీన వైద్య పరిస్థితులు లేదా నిర్దిష్ట మందులు తీసుకునే వారు వెల్లుల్లి పాలను వారి ఆహారంలో చేర్చే ముందు ఆరోగ్య సంరక్షణ నిపుణులను సంప్రదించడం ఉత్తమం. ముఖ్యంగా ఈ రెసిపీ మెడిసిన్ అని మాత్రం గుర్తుంచుకోవాలి. కొన్ని రోజులు వాడాక మానేయడం చాల మంచిది. అలాగే నిల్వ చేసుకుని మాత్రం అస్సలు తాగకూడదు. అలాగే వెల్లుల్లి పాలు తయారు చేసుకునే విధానాన్ని ఓ సారి చూద్దాం.

**వెల్లుల్లి పాలు తయారీ ఇలా**

వెల్లుల్లి 5 గ్రాములు, పాలు 50 మిల్లీ లీటర్, నీరు 50 మిల్లీ లీటర్ కావాలి. పాలు, నీటిలో వెల్లుల్లి పేస్ట్ జోడించాలి. వాటి పరిమాణం 50 మి.లీకి తగ్గే వరకు ఉడకబెట్టండి. రోజూ రెండుసార్లు ఆహారం తర్వాత 10 మి.లీ వడకట్టి తాగడం ఉత్తమం.

# మొబైల్ ఓటింగ్ వాహనాన్ని ఏర్పాటు చేయండి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): దివ్యాంగులు ఓటు హక్కు ను వినియోగించుకొనుట కొరకు మొబైల్ ఓటింగ్ వెహికిల్ ను ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుచున్నాము అదే రకముగా పోలింగ్ కేంద్రాల్లో రామ్స్ మరియు రీలింగ్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయవలసిందిగా కోరుచున్నాము పోలింగ్ కేంద్రంలో అవసరమైన ఎడల వీల్ చైర్ అందుబాటులో ఉంచాలి. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న దివ్యాంగుల పింఛను ఎనిమిది వేల పెంచవలసిన అవసరము ఉన్నదని అదే రకంగా రానున్న ఎన్నికల్లో వికలాంగులకు ఎమ్మెల్యే మరియు ఎంపీ స్థానాలను కేటాయించాలని. ప్రభుత్వ ఉద్యోగులకి అందరికీ కూడా బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యాన్ని కల్పించవలసిందిగా ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను ఈ ప్రకటన డాక్టర్ ఎం సురేష్ మీనన్ కన్వీనర్ దివ్యాంగుల రైట్స్ ఫారం ఒక ప్రకటనలో తెలిపింది

## 7న మహిళా దినోత్సవ సందర్భంగా దాసి (1988) ఉచిత సినిమా ప్రదర్శన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ నెల 7 న గురు వారం సాయంత్రం ఆరు గంటలకు విశాఖ పౌర గ్రంధాలయం హాలు లో బి.నర్సింగ్ రావు దర్శత్వంలో రూపొంది పలు జాతీయ అవార్డ్ లు పొందిన దాసి (1988) సినిమా ప్రదర్శన ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ప్రముఖ సీనియర్ రంగస్థల నటి దూసి అనురాధకు సన్మాన కార్యక్రమం ఉంటుంది

ఈ చిత్ర ప్రదర్శన కు వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఉచిత ప్రవేశం కల్పిస్తున్నారు ఈ అరుదైన అవకాశం ఉపయోగించు కావాలని విజ్ఞప్తి.

నరవ ప్రకాశ రావు.. కార్యదర్శి వైజాగ్ ఫిల్మ్ సొసైటీ....9032477463

## ఎన్టీఆర్ చంద్రబాబు బీసీలకు ఇచ్చింది నిజమైన రాజ్యాధికారం



విజయవాడ ఈరోజు ఆంధ్రప్రదేశ్ మాజీ ఆర్థిక శాఖ మాత్యులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీ యనమల రామకృష్ణుడు గారిని వారి నివాసంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇంచార్జ్ ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు కర్రి వేణుమాధవ్ రాజకీయ సమీకరణలో భాగంగా కలిశారు ఈ సందర్భంగా అనేక విషయాలపై చర్చించి భవిష్యత్తులో బీసీలకు రాష్ట్రానికి అభివృద్ధిలోకి రావడానికి తెలుగుదేశం జనసేన కూటమి అధికారంలోకి రావాలని బీసీ వేణుమాధవ్ ఆకాంక్షించారు దేశంలో బీసీలకు మొట్టమొదటిసారిగా రాజ్యాధికారంలో ఉన్నత స్థానాల్ని కల్పించింది స్వర్గీయ నందమూరి తారక రామారావు ఎన్టీఆర్ గారిని ప్రస్తుతం రాష్ట్రంలో బీసీలకు 56 కార్పొరేషన్లు ఇచ్చిన 56 రూపాయలు నిధులు విధులు లేకుండా చేసిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అని బీసీలకు ఉత్తుత్తి పదవులు కాకుండా నిజమైన రాజ్యాధికారం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ఈ ప్రక్రియలో భాగంగా ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం మిషన్ 2024 ఏపీ ఎలక్షన్ పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను చైతన్యం పరుస్తున్నట్టు వేణుమాధవ్ యనమల రామకృష్ణుడు గారికి తెలియజేశారు.

# వ్యక్తి అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సమజంలోని ప్రతీ వ్యక్తి అభివృద్ధితో రాష్ట్ర అభివృద్ధి ముడిపిడి ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు అజయ్ కల్లమ్ అన్నారు. అవర్ స్టేట్-అవర్ లీడర్ ఇండియన్ ఇటెలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో టి.ఎల్.ఎన్ సభామందిరంలో నిర్వహించిన 'పాలనలో కొత్త పంథా-మనకోసం మన వద్దకు సుపరిపాలన దిశగా ఆంధ్రప్రదేశ్ రూపాంతరం' అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అజయ్ కల్లమ్ మాట్లాడుతూ విధానపరమైన, మౌళిక మార్పులను ఈ ప్రభుత్వం చేసిందన్నారు.విద్య కమర్షియల్గా మారి పేదవారికి నాణ్యమైన విద్య గత మూడు దశాబ్దాలుగా దూరమయిందన్నారు. నేడు ఏపీ విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించే దిశగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. ఎన్ని విమర్శలు వచ్చినా ఆయన వెనకడుకు వేయకుండా విద్యా రంగానికి సంపూర్ణ మద్దతు ఇస్తూ ప్రోత్సహిస్తున్న విధానాన్ని గణాంకాలతో సహా వివరించారు. ఫీజు రీయింబర్స్మెంట్, ఆరోగ్య శ్రీ వంటిసంక్షేమ పథకాలను వై.ఎస్ రాజశేఖర రెడ్డి ప్రారంభించారని, గ్రామస్థాయిలో ఆరోగ్య వ్యవస్థలను బలోపేతం చేసే దిశగా నేడు వై.ఎస్ జగన్ మోహన రెడ్డి పనిచేస్తున్నారన్నారు. దీనికి ప్రత్యక్ష నిదర్శనంగా నూతనంగా వైద్య కళాశాలలు, ఆసుపత్రుల నిర్మాణం, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం, వైద్య రంగంలో 50 వేలకు పైగా సిబ్బంది నియామకం వంటివి జరిగాయన్నారు. రెండు లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను ఈ ప్రభుత్వం అందించిందన్నారు. రాష్ట్రంలో పెట్టు బడుల సంఖ్యకూడా పెరిగాయన్నారు.

సభాధ్యక్షులు ఆచార్య టి.షారోన్ రాజు మాట్లాడుతూ అంబేద్కర్, పూలే ఆశయాలకు అనుగుణంగా వారి ఆలోచనలను కార్యరూపంలో చూపుతూ నేడు యువ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి పనిచేస్తున్నారన్నారు. సామాజిక సాధికారత రూపశిల్పిగా, అందరికీ విద్యను అందించే సంకల్పంతో ఆంగ్ల మాధ్యమం, సిబీఎస్ఈ బోధన, ఐ.బి ప్రవేశ పెట్టడంతో పాటు ఎడెక్స్లో రెండు వేలకు పైగా కోర్సులను విద్యార్థులకు చేరువ చేసి గ్లోబల్ ఎడ్యుకేషన్ని పేద విద్యార్థులకు చేరువ చేసిన ఘనత వై.ఎస్ జగన్ మోహన రెడ్డికే సాధ్యమన్నారు.

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం మాజీ వీసీ ఆచార్య వి.బాల మోహన్ దాస్ మాట్లాడుతూ నాడు-నేడు పథకంలో పాఠశాలలను అభివృద్ధి చేసిన విధానం నిరుపమానమన్నారు. కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చేసారన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పి.రవీంద్ర బాబు, ఆచార్య టి.తిమ్మారెడ్డి, జి.శాంత మూర్తి, సురేష్ బేత తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఆచార్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేత : ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే



పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాల్లో భాగంగా పేదలందరికి ఇల్లు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ చేతుల మీదుగా ఇళ్ల పట్టాలు పొందిన లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేశారు .ఇండోర్ స్టేడియం ఆవరణలో క్రికెట్ గ్రౌండ్ స్థలం కు సుమారు 45 లక్షల రూపాయలు డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ నిధులు నుండి మంజూరు అయిన ప్రహరీ గోడ నిర్మాణం కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల సొంత ఇంటి కల నెరవేర్చే బృహత్తర పథకం జగనన్న ఇళ్ల పట్టాల అని, పాదయాత్రలో సొంత ఇల్లు లేని నిరుపేదల కష్టాలను పాదయాత్రలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కళ్లారా చూసి పెద్ద ఎత్తున ఇళ్ల పంపిణీ కి శ్రీకారం చుట్టారని కొనియాడారు. అరుహులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మాత్రమే ఇచ్చి ఊరుకోకుండా రెండు దశల్లో వారికి ఇల్లు కూడా ఇచ్చి నిర్మించి, ఈ రోజున పెద్ద ఎత్తున వాళ్ళకి రిజిస్ట్రేషన్ చేసి వారి కలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కు దక్కుతుంది అని అన్నారు. రిజిస్ట్రేషన్ పట్టాలు అందుకున్న మహిళలు జీవి. దీనిలో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు అన్ని వర్గాల ప్రజలకు వారికి కావాల్సిన అవసరాలను తీరుస్తూ, సంక్షేమ కార్యక్రమాలు ఇస్తూ మరియు అభివృద్ధి లో సమానంగా భావిస్తూ అన్ని రంగాలకు సంబంధించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ క్రీడలకు సంబంధించి వారికి కూడా ప్రోత్సహిస్తూ ఈ మధ్యకాలంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా 45 లక్షల రూపాయలతో క్రికెట్ గ్రౌండ్ కు కాంపౌండ్ వాల్ కు శంకుస్థాపన చేయడం జరిగిందని, మరో రెండు నెలల్లో క్రికెట్ గ్రౌండ్ ను అన్ని సదుపాయాలతో అందుబాటులోకి తెచ్చే విధంగా కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పైల సన్యాసిరాజు , వైస్ ఎంపీపీ బూస అప్పలరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు , మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, జె సి ఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, ఎం.ఆర్.ఓ గణపతి రావు, ఎంపీడీఓ కీర్తి స్పందన, కలపాక సర్పంచ్ బోండా కనకరావు, పరవాడ సర్పంచ్ సిరపరపు అప్పలనాయుడు, గొర్లివాన్నిపాలెం సర్పంచ్ గొర్లి గోపి అమ్మలు, నాయుడు పాలెం సర్పంచ్ కుంద్రాపు వరలక్ష్మి సీతారామయ్య, గొర్లివాన్ని పాలెం ఎంపీటీసీ గొర్లి వరలక్ష్మి ఎరుకు నాయుడు, సచివాలయం కన్వీనర్ బండారు కృష్ణ బాబు, బొంది అచ్చి బాబు పెందుర్తి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పైల అప్పలనాయుడు, వై.సి.పి నాయకులు బొద్దపు చిన్నారవు, బండారు శ్రవణ్, బండారు శ్రీను, ప్రభుత్వ అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## తారా మసీదకు నూతనంగా నిర్మిస్తున్న షాదీ ఖానా నిర్మాణ పనులను పరిశీలిస్తున్న పీతల గోవింద్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మంగళవారం విశాఖ తూర్పు నియోజకవర్గం జీవీఎంసీ 22వ వార్డులో ఎంవీవీ సత్యనారాయణ విశాఖ ఎంపీ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గారు ఆధ్వర్యంలో ఎంపీ నిధుల నుంచి ముస్లిం సోదరులకు తారా మసీద్ షాదీ ఖానా భవనం కట్టడం జరుగుతుంది ఈ కార్యక్రమాన్ని పీతల గోవింద్ గారు దగ్గర నుండి పనులను పరిశీలిస్తున్నారు కార్యక్రమంలో బిఎల్ఎ కుదాభాష, పైడి శ్రీనివాస్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## పి. రామ్మోహన్ రావు, 19వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన వై. శ్రీనివాస్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): యూనియన్ వ్యవస్థాపకులు రాజీవ్ రత్న అవార్డు గ్రహీత కీశే" స్వర్గీయ పి. రామ్మోహన్ రావు, 19వ వర్ధంతి సందర్భంగా విశాఖపట్నం మద్దిలపాలెం రామ్మోహన్ భవన్ నందు కార్మికులు సమక్షంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి .వై. శ్రీనివాస రావు ఘనంగా నివాళులు అర్పించారు. వర్ధంతి కార్యక్రమంలో పి.రామ్మోహన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆయన కార్మికులకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జోనల్ చైర్మన్ సూర్యం, జోనల్ కార్యదర్శి యం.వి.అర్.మూర్తి,జోనల్ జాయింట్ సెక్రటరీ ఈశ్వర రావు,విశాఖ జిల్లా డివిజనల్ కార్యదర్శి ఏకే శివాజీ రీజనల్ జాయింట్ సెక్రటరీ కె.యస్.యన్. మూర్తి, మద్దిలపాలెం, వి.యస్.పి, వాల్తేర్ డిపోల అధ్యక్ష కార్యదర్శులు ఈ కార్యక్రమానికి హాజరై నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మహిళలు యూనియన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్యారిజీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ ప్రభుత్వం మహిళ అభివృద్ధి కోసం మంచి ప్రాధాన్యత ఇచ్చింది



పాడేరు, (విశాఖ సమాచారమ్): అల్లరి సీతారామరాజు జిల్లా పాడేరు మండల లోగల ట్రైబైల్ హాస్టల్ బాలికలతో జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు తంగుల సత్యవతి ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నారి శక్తి వంద మారథాన్ కార్యక్రమం భాగంగా రన్ ఫర్ నేషన్- రన్ ఫర్ మోదీ మార్చి 4 సోమవారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యాతిధిగా బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు పాల్గొని రన్ ఫర్ నేషన్ -రన్ ఫర్ మోడీ కార్యక్రమం జెండా ఉప్పి ప్రారంభించి కార్యక్రమం ఉదేశ్యంచి మాట్లాడుతూ నరేంద్ర మోడి ప్రభుత్వం మహిళాలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి మహిళలకు ఆర్థిక ,విద్య అన్ని విధంగా అభివృద్ధి తోడు పాడారు.మహిళల కోసం మాతృ వందనం,సికన్య సవృధా,ఉచిత గ్యాస్, స్వచ్ఛ భారత్ ద్వారా మరుగుదొడ్లు, పోషక అభియాన్ పథకాలు పెట్టడం జరిగింది అన్ని చెప్పరు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మట్టం శాంత కుమారి,రాష్ట్ర మహిళ మోర్చా ఉపాధ్యక్షురాలు కుంజ సత్యనారాయణ, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షులు తంగుల సత్యవతి,రాష్ట్ర మైనారిటీ మోర్చా కార్యదర్శి పెనుమాక రవి కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణా, పాడేరు అసెంబ్లీ కన్వీనర్ కూడా కృష్ణారావు, రాష్ట్ర యువ మోర్చా కార్యవర్గ సభ్యులు నందోలి ఉమామహేష్,మండల నాయకులు రమణా మహిళ నాయకులు పాల్గొన్నారు.

# అన్ని దానాలు కన్నా విద్యా దానం గొప్పది



పాడేరు, (విశాఖ సమాచారమ్): అన్ని దానాలు కన్నా విద్యా దానం గొప్పది చదువు ల తల్లి నా ఆరాధ్యదైవం విద్యార్థులు కు చదువు నేర్పితే దేశానికి ఉన్నత స్థానాల్లో మన విద్యార్థులు ఉండడానికి దోహదపడుతుంది నా 36 ఏళ్ల సర్వీస్ లో ప్రతీ రోజు విధి నిర్వహణలో సమయ పాలన తో విద్యార్థులు కు బోధించాను అని హుకుంపేట మండలం శోభకోట పంచాయతీ సుంద్రు పుట్ ప్రాథమిక పాఠశాల ఎస్జీటి ఉపాధ్యాయులు కుడుముల వెంకట రమణ మాష్టారు అన్నారు. సోమవారం ఉపాధ్యాయుడు కుడుముల వెంకట రమణ మాస్టారు పదవీ విరమణ సందర్భంగా పాడేరు మొదకొండమ్మ ఆడిటోరియంలో ఎర్పాటు చేసిన అభినందన సభ లో ఆయన మాట్లాడారు, ముందుగా హుకుంపేట మండలం శోభకోట పంచాయతీ సుద్రుపుట్ గిరిజన సంక్షేమ శాఖ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కుడుముల వెంకట రమణ సోమవారం పదవీ విరమణ సందర్భంగా ఆయన కు గ్రామస్తులు ఆయన కు ఘనంగా వీడ్కోలు పలికారు, కుడుముల వెంకట రమణ,సత్యవతి దంపతులుకు దేవాలయం లో ఆయన కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఉపాధ్యాయులు వెంకట రమణ కు విద్యార్థులు, మహిళలు, గ్రామంలో ఉన్న పెద్దలు గ్రామ శివారు వరకు సాగ నంపారు,గిరిజన సంప్రదాయం ప్రకారం దిమ్సా నృత్యాలు, డప్పులు తో భారీగా ఊరేగింపు నిర్వహించారు, ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు కుడుముల వెంకట రమణ మాట్లాడుతూ ఇప్పటి వరకు తనకు చుదువుల తల్లిని తన ఆరాధ్యదైవం గా భావించాను నాకు నా విద్యార్థులు నా బిడ్డలుగా భవించా, వారు నాకు దైవ సమానంగా చుసుకున్నా వారికి నా ఆశిస్సులు ఎప్పుడు ఉంటాయి నేను పనిచేసిన పాఠశాలలు లో విద్యార్థులు మంచి విద్య అందించాలనే నేను వారికీ ప్రత్యేక తరగతులు ఇంగ్లీషు, తెలుగు వారికి అర్థం అయ్యేలా నేర్పగలిగాను అదే నాకు తృప్తి గా భావిస్తున్నా అని తెలిపారు. ఇంతవరకు నాకు సహకారాన్ని అందించిన అధికారులు కు ప్రజా ప్రతినిధులు ను నేను రుణ పడి ఉంటాను,వారికీ నా ప్రత్యేక కృతజ్ఞతలు, చిన్నారులకు నా దీవెనలు, నన్ను ఇంతగా ప్రేమించిన సుద్రు పుట్ గ్రామస్తులుకు నా ప్రత్యేక వందనాలు, పదవీ విరమణ చేస్తున్న ఇంత రాచమర్యాద లు చేసిన పాఠశాల విద్యా కమిటీ,గ్రామస్తులుకు నా కృతజ్ఞ తలు,మరో సారి నావిద్యార్థుల కడుపున రమణ మాస్టారు పుట్టాలని కోరుతున్న అని అన్నారు,ఈ కార్యక్రమంలో టీడీపీ పాడేరు ఇంచార్జ్ శ్రీమతిగిడ్డి ఈశ్వరి రమణ మాస్టారు ని దుశ్శాలువ కప్పి అభినందించారు, ఉపాధ్యాయులు ఆయన సేవలను అందరూ కొనియాడారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాలు నాయకులు రీమేలి జాన్ మాస్టారు,ప్రభుదాసు,కొట్టగుల్లి సింహాచలం నాయుడు,దేవుడు మాస్టారు, కాంతారావు, వైసీపీ నాయకులు బాలరాజు, కుంబా రవిబాబు,సురేష్ కుమార్, బీజేపీ నేతలు కురుసా ఉమామహేశ్వరరావు, రవికుమార్ పెనుమాక, పార్వతమ్మ, సల్లా కృష్ణ,మరియు,డుమ్మా పుట్,బుడుగు పుట్, సంపంగి పుట్,తదితరులు పాల్గొన్నారు.





## ఉత్తమ లైన్ మెన్ గా బండారు శ్రీను



పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడ సెక్షన్ లైన్ మెన్ బండారు శ్రీను కు ఉత్తమ అవార్డు లభించింది. కరెంట్ సమస్యల విషయంలో ఏ సమయంలో నైనాసరే , వర్షాలు కురిసినప్పుడు కూడా అందుబాటులో ఉండి ,ఎలాంటి సమయంలోనైనా సరే ఫోన్ చేసినప్పుడు చిరాకు పడకుండా సమాధానం చెప్పి ప్రజలకు ఎన్నో సేవలు అందించిన పరవాడ లైన్ మాన్ బండారు శ్రీనివాసరావు ఉత్తమ లైన్ మేన్ గా విశాఖలో ఈపిడీసీఎల్ సర్కిల్ కార్యాలయం నందు ఏపిఈపిడిసిఎల్ సియండి చేతుల మీదగా అవార్డు అందుకున్నారు.

# దక్షిణ కాశీకి ఎలివేటెడ్ కారిడార్!



ఆంధ్రప్రదేశ్ లో ప్రముఖ పుణ్యక్షేత్రం.. శ్రీశైలం. అంతేకాకుండా 12 ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటి.. శ్రీశైలం. రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున భక్తులు వస్తుంటారు. ముఖ్యంగా దక్షిణ భారతదేశం నుంచి నిత్యం వేలల్లో భక్తులు తరలివస్తున్నారు.

ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ లో ప్రముఖ శైవక్షేత్రమయిన శ్రీశైలానికి వంతెన మార్గం (ఎలివేటెడ్ కారిడార్) నిర్మించాలని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తాజాగా లేఖ రాశారు. దక్షిణ కాశీగా వాసికెక్కిన శ్రీశైలం క్షేత్రానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, ఒడిశా, మహారాష్ట్రల నుంచి ఏటా లక్షల సంఖ్యలో భక్తులు వస్తున్నారని ఆయన గుర్తు చేశారు. అయితే రవాణా మార్గం సరిగా లేదన్నారు.

191.1 కిలోమీటర్ల 765 నంబర్ జాతీయ రహదారి హైదరాబాద్ నగరాన్ని శ్రీశైలంతో అనుసంధానిస్తోందని ఎన్వీ రమణ ఆ లేఖలో ప్రధానికి తెలిపారు. ఇందులో 62.5 కిలోమీటర్ల మార్గం నల్లమల పులుల సంరక్షణ కేంద్ర పరిధిలోకే వస్తోందన్నారు. దీంతో ఈ రోడ్డు వెడల్పు 5.5 మీటర్ల నుంచి 7 మీటర్ల వరకు మాత్రమే ఉంటోందని వివరించారు. ఇంతటి ఇరుకుదారిలో రోజూ 30 వేల మందికి పైగా భక్తులు రాకపోకలు సాగించాల్సి వస్తోందని వెల్లడించారు. ఇక పండగల సీజన్ లో అయితే ఈ సంఖ్య రోజుకు లక్ష దాకా ఉంటోందని తెలిపారు.

శ్రీశైలానికి వెళ్లాలంటే నల్లమల అడవి గుండా వెళ్లాల్సి ఉంటుందని.. ఈ మార్గమంతా పిట్టగోడలు, ఇరుకైన వంతెనలు, ప్రమాదకరమైన మలుపులు, లోయలు, వంపులు, ఏటవాలుతో ఉందని ఎన్వీ రమణ వివరించారు. ఈ నేపథ్యంలో వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా ఉంటోందని తెలిపారు.

శ్రీశైలానికి వెళ్లే మార్గం పులుల సంరక్షణ కేంద్రం గుండా వెళ్తోందని జస్టిస్ ఎన్వీ రమణ ప్రధానికి రాసిన లేఖలో వివరించారు. కాబట్టి ఇక్కడ వంతెన మార్గం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. దానివల్ల ఇబ్బందులు తొలగిపోయి వాహనాల రాకపోకలు సాఫీగా సాగుతాయన్నారు. అంతేకాకుండా వన్యప్రాణులకు కూడా ముప్పు తప్పుతుందన్నారు.

ప్రధాని మోదీ వ్యక్తిగత చొరవతోనే వారణాసిలో కాశీ విశ్వనాథ్ కారిడార్ సాధ్యమైందని ఎన్వీ రమణ లేఖలో పేర్కొన్నారు. మీరు (ప్రధాని మోదీ) చొరవ చూపితే దక్షిణ కాశీ ప్రాజెక్టు సాకారమవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై గత ఏడాది ఫిబ్రవరిలో తాసున రాసిన లేఖకు కేంద్ర రహదారి, రవాణా శాఖ కార్యదర్శి స్పందించారన్నారు.

శ్రీశైలం మార్గాన్ని మెరుగుపరిచేందుకు సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) తయారీ కోసం కన్సల్టెంట్ ను నియమించినట్లు మే 24న తనకు కేంద్ర రహదారి, రవాణా శాఖ కార్యదర్శి సమాధానం పంపారన్నారు. ఈ నేపథ్యంలో మీరు (ప్రధాని మోదీ) కూడా మరోసారి దీనిపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. శివరాత్రి సందర్భంగా ప్రధానమంత్రి కార్యాలయం తెలుగు రాష్ట్రాల భక్తులకు దీన్నో బహుమతిగా ప్రకటిస్తే సంతోషకరంగా ఉంటుంది అని జస్టిస్ ఎన్వీ రమణ ప్రధానికి రాసిన లేఖలో విన్నవించారు.

## శ్రీ నూకాంబికా అమ్మవారిని దర్శించుకున్న సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర ఇలవేల్పు.. అనకాపల్లి గవరపాలెం లో వెలసిన శ్రీ నూకాంబిక అమ్మవారిని ప్రముఖ సినీ గేయరచయిత సుద్దాల అశోక్ తేజ దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వీరికి ఈఓ బండారు ప్రసాద్ మరియు ధర్మకర్తలు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి, సాలువా తో సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తలు బుద్ధ నర్సింగరాజు, కొండూరు రవీంద్రనాథ్, పీలా లక్ష్మి శ్రీనివాస్, మళ్ళవరపు ఈశ్వర్రావు, అర్చకులు యనమంద్ర శ్రీనివాసు,రిటైర్ ప్రొఫెసర్ ముద్రు ముత్యాల నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్ఎస్ఐ కార్యదర్శి డాక్టర్ పి ఎల్ కె మూర్తిని సన్మానించిన డాక్టర్ చల్లా కృష్ణవీర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ అఫ్ ఇండియా జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన డాక్టర్ పి ఎల్ కె మూర్తి ని ఈ రోజు సెంటర్ ఫర్ ఎమోషనల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ చల్లా కృష్ణవీర్ అభిషేక్ సన్మానించారు. పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ అఫ్ ఇండియా విస్తరణకు, పటిష్టతకు డాక్టర్ మూర్తి ఎంతగానో కృషి చేస్తున్నారని డాక్టర్ అభిషేక్ అన్నారు.

పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ అఫ్ ఇండియా దేశ అభివృద్ధిలో ఎంతగానో కృషి చేస్తోందని డాక్టర్ మూర్తి అన్నారు. వర్తమాన సామాజిక అంశాలపట్ల వివిధ రాష్ట్రాలలో సదస్సులను నిర్వహిస్తోందన్నారు.

## ఎంపీ సత్యవతికి ధన్యవాదాలు తెలిపిన సూర్యనారాయణ స్వామి ఆలయ కమిటీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాజుపాలెం గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ సూర్యనారాయణ మూర్తి ఆలయ ప్రాంగణంలో పాలూరి సూర్యప్రకాశరావు పంక్షన్ హాలు ముందు ఓసీ, బీసీ, ఎస్.సి, ఎస్ టీ, కుటుంబాల శ్రేయస్సు దృష్టిలో ఉంచుకొని అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు భీశెట్టి వెంకట సత్యవతి వివాహది శుభకార్యక్రమాలకు ఉపయోగపడేలా రెండు అన్న సమారాధన షెల్టర్లు

నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఎంపీ నిధులు విడుదల చేసినందులకు ఎంపీ సత్యవతమ్మ కి డాక్టర్ విష్ణుమూర్తి కి ఆలయం, రాజుపాలెం గ్రామ ప్రజానీకం తరుపున ఆలయ చైర్మన్ కొణతాల బాబురావు కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ షెల్టర్ నిర్మాణం వల్ల రాజుపాలెం, ఎరుకువానిపాలెం, గొర్లివానిపాలెం, వల్లూరు, కొత్తూరు, సిరసపల్లి గ్రామ ప్రజానీకానికి ఉపయోగపడేలా ఎంపీ జాగృతా దృష్టిలో అలోచించి డి ఈ ప్రసాద్ ని పంపించి అంచనా విలువవేయించి ఈ సముచిత నిర్ణయం చేసినందులకు మరోసారి ఆలయ కార్యనిర్వహణ కమిటీ సభ్యులు గొల్లవిల్లి రామకోటేశ్వరరావు, గొల్లవిల్లి రామకృష్ణ ప్రసాద్ గొల్లవిల్లి నర్సింగరావు, బండారు వెంకట రమణ, గొల్లవిల్లి చిరంజీవి, గొల్లవిల్లి రవికుమార్,బండారు రమణ,గొల్లవిల్లి వాసు, గొల్లవిల్లి త్రినాథ్, గుర్రం సత్యారావు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగే ఉచిత వైద్య చికిత్సకు బయలుదేరిన పేషెంట్లు



**పద్మనాభం, (విశాఖ సమాచారమ్):** పద్మనాభం మండలంలో పద్మనాభం గ్రామంలో రచ్చబండ వద్ద సోమవారం ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్య శిబిరానికి వచ్చిన రోగులను వైద్యులు పరీక్షించిన పిమ్మట పరిశీలించిన వైద్య అధికారుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం 25 మంది రోగులను గీతం హాస్పిటల్కు పంపించడం జరిగినది ఈ 25 మంది రోగులకు ప్రత్యేకమైన బస్సు సౌకర్యం ఏర్పాటు చేసి గీతం హాస్పిటల్ కు తరలించడం జరిగినది ఈ యొక్క రోగులకు వైద్య సదుపాయాలను చూచుకొనుటలో పద్మనాభ ఎంపీటీసీ లక్ష్మీ నాయుడు పద్మనాభం మాజీ సర్పంచ్ సన్యాసిరావు తెలుగుదేశం పార్టీ ఐ టి డి పి అధ్యక్షులు సంగు శ్రీను ముఖ్య పాత్ర పోషించారు.

## మంగళగిరి జయహెూ బీసీ సభలో పాల్గొన్న అనకాపల్లి టిడిపి నాయకులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** గుంటూరు జిల్లా మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం జరుగుతున్న జయహెూ బీసీ బహిరంగ సభలోఅనకాపల్లి మాజీ శాసనసభ్యులు నియోజవర్గం ఇన్చార్జ్ పీలా గోవింద సత్యనారాయణ. తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మళ్ళ సురేంద్ర ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా పీలా గోవింద, మళ్ళ సురేంద్ర మాట్లాడుతూ మంగళగిరిలో జరుగుతున్న జయహెూ బీసీ సభా చూసి వైసిపి పార్టీకి చెమటలు పడుతున్నాయని విమర్శించారు వైఎస్సార్సీపీ ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న బీసీలందరినీ ఎన్నికల ముందు ఉపయోగించుకొని అధికారం వచ్చాక బీసీ లు అందర్నీ మోసం చేశారని రెడ్డి సామాజిక వర్గానికి రాష్ట్రంలో ఎన్నో కీలకమైన బాధ్యతలు అప్పజెప్పి బీసీలకు మాత్రం 54 కుల కార్పోరేషన్లు ఏర్పాటు చేసి నిధులు విధులు లేకుండా మోసం చేశారని రేపు జరగబోయే ఎన్నికల్లో బీసీ లు అందరూ తెలుగుదేశం జనసేన పార్టీలకు మద్దతు తెలపడానికి సిద్ధంగా ఉన్నారని అందుకు సాక్షిగా నేడు మంగళగిరిలో జరుగుతున్న సభకి రాష్ట్ర నలుమూల నుండి లక్షలాదిమంది బీసీ నాయకులు పాల్గొంటున్నారని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలోబీసీ నాయకులు పోలరపు త్రినాథ్, పిట్ల రాజు, కాంద్రేకుల వెంకటేశ్వర, బత్తుల లక్ష్మి, వెంకటలక్ష్మి, పెంటకోట శ్రీనివాసరావు, దొడ్డి రాము, జొన్నాడ సురేష్, మరియు అధిక సంఖ్యలో బీసీ నాయకులు పాల్గొన్నారు.

## పద్మనాభ మండలంలో పలు ప్రారంభోత్సవాల కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అవంతి



**పద్మనాభం, (విశాఖ సమాచారమ్):** పద్మనాభం మండలంలో సోమవారం స్థానిక ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు పలు కార్యక్రమాల్లో పాల్గొని ప్రారంభోత్సవాలు చేశారు. అయినాడ పంచాయతీలో జలజీవన్ మిషన్ పనులు కు శంకుస్థాపన చేశారు. అనంతరం బిఆర్ తాళ్లవలస గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న ఇల్లు రిజిస్ట్రేషన్ పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు .అనంతరం అదే పంచాయతీలో జలజీవన్ మిషన్ పనులు ప్రారంభోత్సవానికి శంకుస్థాపన చేశారు. అనంతరం కోరాడ గ్రామ పంచాయతీలో జలజీవన్ మిషన్ పనులకు శంకుస్థాపన చేశారు. జగనన్న ఇళ్ల రిజిస్ట్రేషన్ పట్టాలా పంపిణీ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగిస్తూ గతంలో భారతదేశ చరిత్రలో మునింపెన్నడూ లేని విధంగా కుల మత ప్రాంతం పార్టీ చూడకుండా అర్హత ఒకటే ప్రామాణికంగా తీసుకుని సుమారు ముప్పైఒక లక్షల మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. ఇళ్ల స్థలాలు ఇవ్వడమే కాకుండా ఆ స్థలాలను రిజిస్ట్రేషన్ చేయించి పేద ప్రజలకు పూర్తి హక్కును కల్పించాలని ఆయన అన్నారు. సంక్షేమమే కాకుండా ప్రతి పంచాయతీలో కూడా మండల స్థాయి అవసరాలను, సేవా కార్యక్రమాలను సచివాలయ వ్యవస్థ ద్వారా పంచాయతీల్లో ఏర్పాటు చేయడమే కాకుండా, సచివాలయ వ్యవస్థ నుంచి ప్రతి గడపకు నేరుగా లబ్ధిదారులు వద్దకే ప్రభుత్వ పథకాలను అందుకునేలా వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసిన ముఖ్య మంత్రి భారతదేశంలో ఒకే ఒక ముఖ్యమంత్రి మన జగన్మోహన్ రెడ్డిని అన్నారు. ప్రతిపక్షం వారిలా ఎన్నికలు ముందు ప్రజల్లో లేనిపోని ఆశలు, హామీలు, వరాల జల్లులు కురిపించి ఎన్నికల అయిపోయాక పక్క రాష్ట్రాలకు పోయే వ్యక్తి కాదని నిత్యం ప్రజల్లో ఉండి వారి మేలు కోసమే పాటుపడే వ్యక్తి మన సీఎం జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఈ సందర్భంగా కొంతమంది లబ్ధిదారులు మాట్లాడుతూ మేము 2019 ఎలక్షన్ లో జగన్మోహన్ రెడ్డికి ఓటు వేయకపోయినా అప్పటికి మేము వేరే పార్టీ వ్యక్తులు అయినప్పటికీ కూడా మాకు ఇళ్లపట్టాలిచ్చారని, ప్రమాద బీమా వచ్చిందని, పలు సంక్షేమ పథకాలు అందుకున్నామని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ అవంతి శ్రీనివాస్ నిత్యం ప్రజల్లో తిరిగే వ్యక్తిని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వందకు వంద శాతం ప్రతి కుటుంబాన్ని కలిసి వాళ్ల సమస్యలను తెలుసుకొని సాధ్యమైనంతవరకు పరిష్కరించిన వ్యక్తి అని అటువంటి వ్యక్తి మన ఎమ్మెల్యే కావడం మన అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఎస్ గిరిబాబు ,కోరాడ సర్పంచ్ మరియు పద్మనాభం మండలం వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు,, స్థానిక పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు ,సంబంధిత శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ మురళీకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసిన అనకాపల్లి డిఎస్పి అప్పలరాజు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సాధారణ బదిలీలలో భాగంగా విశాఖపట్నం ఇంటెలిజెన్స్ డిఎస్పీగా విధులు నిర్వహిస్తూ, బదిలీపై అనకాపల్లి డి.ఎస్.పి గా ఎస్. అప్పలరాజు బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## నాపై నమోదైన కేసుల వివరాలివ్వండి: డీజీపీకి చంద్రబాబు లేఖ



**అమరావతి:** నామినేషన్‌లో పొందుపరిచేందుకు తనపై నమోదైన కేసుల వివరాలు ఇవ్వాలని తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు పోలీసు శాఖను కోరారు. ఈ మేరకు డీజీపీ కసిరెడ్డి రాజేంద్రనాథ్‌రెడ్డికి లేఖ రాశారు. 2019 తర్వాత వివిధ జిల్లాల్లో తనపై నమోదైన కేసుల వివరాలు ఇవ్వాలని లేఖలో పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న తనపై అక్రమ కేసులు పెట్టారని.. ఈ క్రమంలో 2019 నుంచి నమోదైన కేసుల వివరాలు తెలపాలని విజ్ఞప్తి చేశారు.

“కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి తమపై నమోదైన కేసుల వివరాలు నామినేషన్ దాఖలు చేసే సమయంలో అధికారులకు తెలియజేయాల్సి ఉంటుంది. గత ఐదేళ్ల కాలంలో ప్రభుత్వ విధానాలపై పోరాడుతున్న కారణంగా పోలీసు స్టేషన్లలో, వివిధ ఏజెన్సీల ద్వారా కేసులు పెట్టారు. సంబంధిత ఏజెన్సీలు, అధికారులు నాపై పెట్టిన కేసుల విషయంలో సమాచారం ఇవ్వలేదు. ఎమ్మెల్యేగా, ప్రతిపక్ష నేతగా పనిచేస్తున్న నాపై 2019 నుంచి నమోదైన కేసుల వివరాలు తెలియజేయాలి. ఏ క్షణంలో అయినా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నందున ముందుగా ఈ వివరాలు తెలియజేయాలని కోరుతున్నా. వ్యక్తిగతంగా నేను ప్రతి పోలీస్ స్టేషన్ నుంచి సమాచారం పొందడం ఆచరణ సాధ్యం కాదు. అందుకే డీజీపీ కార్యాలయం ద్వారా కేసుల విషయంలో సమాచారం ఇవ్వండి” అని లేఖలో కోరారు.

డీజీపీతో పాటు అన్ని జిల్లాల ఎస్పీలు, ఏసీబీ, సీఐడీ విభాగాలకూ వేర్వేరుగా చంద్రబాబు లేఖలు పంపారు. రహస్యంగా ఉంచిన అక్రమ కేసులతో ప్రభుత్వం కుట్రలు చేసే అవకాశం ఉందనే అనుమానంతో ముందుగానే లేఖ రాసి వివరాలు కోరినట్లు తెలిపారు. సమాచారం లేని కేసుల విషయంలో సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా డీజీపీకి లేఖ రాసినట్లు చంద్రబాబు లేఖలో పేర్కొన్నారు.

## కెమికల్ డిజాస్టర్ పై మాక్ డ్రిల్ కు సన్నద్ధంగా ఉన్నాం




**విజయనగరం:** ఈ నెల 7 న మైలాన్ లాబొరేటరీస్ వద్ద నిర్వహించనున్న కెమికల్ డిజాస్టర్ మాక్ డ్రిల్ కోసం సర్వం సిద్ధ చేసినట్లు మాక్ డ్రిల్ నోడల్ అధికారి మరియు ఆర్.డి.ఓ సూర్య కళ తెలిపారు. మాక్ డ్రిల్ పై డైరెక్టర్ అఫ్ ఫాక్టరీస్ వర్మ, స్టేట్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ డైరెక్టర్ కూర్మనాద్ వెబెక్ష్ ద్వారా 17 జిల్లాల నోడల్ అధికారులతో మాట్లాడుతూ విధి విధానాల పై పలు సూచనలు చేసారు. జిల్లాల వారీగా మాక్ డ్రిల్ పై చేసిన ఏర్పాట్ల పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా నుండి ఆర్.డి.ఓ మాట్లాడుతూ ఈ నెల 7 న మైలాన్ లాబొరేటరీస్ వద్ద అమ్మోనియా గ్యాస్ లీకేజ్ పై చోడమ్మ అగ్రహారం గ్రామం వద్ద మాక్ డ్రిల్ చేయనున్నామని, అక్కడి ప్రజలకు అవగాహన కలిగించుట కోసం బుధవారం అన్ని శాఖల అధికారులతో గ్రామం లో సమావేశం ఏర్పాటు చేసామని తెలిపారు. మల్టీ డిపార్టుమెంటు టాస్క్ ఫోర్సు బృందాలను ఏర్పాటు చేసామని, మాక్ డ్రిల్ కోసం అవసరమగు సామాగ్రి, వాహనాలను ఎమర్జెన్సీ రెస్పాన్స్ బృందాలను సిద్ధం చేయడం జరిగిందన్నారు. మాక్ డ్రిల్ కోసం ఆహారం , తాగు నీరు, టాయిలెట్స్ తదితర ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు. చోడమ్మ అగ్రహారం నుండి 60 మందిని ఖాళీ చేయించడానికి ఏర్పాటు చేసామని, బాధితులకు ట్రీట్మెంట్ కోసం దగ్గరలో నున్న ఆసుపత్రిని గుర్తించడం జరిగిందని వివరించారు. రెడ్ క్రాస్ సొసైటీ, స్వచ్చంద సంస్థలు, ఆపదమిత్ర వాలంటీర్లను, అంగన్వాడీ కార్యకర్తలు, డ్వాక్రా బృందాలను మాక్ డ్రిల్ లో పాల్గొనేలా చేస్తున్నామని తెలిపారు. ఈ వెబెక్ష్ లో డి.ఆర్.ఓ అనిత , పి సి బి ఈ ఈ సరిత, చీఫ్ ఇన్స్పెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ నారాయణ, డి ఎం హెచ్ ఓ డా. భాస్కర రావు, పోలీస్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైలు ప్రయాణికులకు స్విగ్గీ ఫుడ్.. తెలుగు రాష్ట్రాల్లో ఈ స్టేషన్లలోనే




**దిల్లీ:** రైలు ప్రయాణికులు ఇకపై తమకు కావాల్సిన ఆహారాన్ని నచ్చిన రెస్టారెంట్ నుంచి తెప్పించుకోవచ్చు. ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగ్గీ ఆ ఫుడ్‌ను మీకు అందివ్వనుంది. ఈ మేరకు ఐఆర్‌సీటీసీ, స్విగ్గీ మధ్య మంగళవారం అవగాహన ఒప్పందం కుదిరింది. మార్చి 12 నుంచి ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయి. తొలుత విశాఖపట్నం, విజయవాడ, భువనేశ్వర్, బెంగళూరు స్టేషన్లలో ఈ సేవలు ప్రారంభం కానున్నాయి.

స్విగ్గీలో ఆహారాన్ని ఆర్డర్ చేసుకునేందుకు ఐఆర్‌సీటీసీ యాప్‌ను వినియోగించాల్సి ఉంటుంది. అందులో పీఎన్‌ఆర్ నంబర్‌ను ఎంటర్ చేసి కావాల్సిన ఆహారాన్ని కావాల్సిన స్టేషన్‌లో డెలివరీ పొందొచ్చు. ఈ భాగస్వామ్యం వల్ల ప్రయాణికులు మరింత మధురానుభూతి పొందుతారని ఐఆర్‌సీటీసీ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సంజయ్ కుమార్ జైన్ ఈ సందర్భంగా తెలిపారు. ప్రయాణికుల నుంచి మంచి స్పందన వస్తుందని ఆశిస్తున్నట్లు స్విగ్గీ సీఈఓ రోహిత్ కపూర్ పేర్కొన్నారు. దీనివల్ల మరిన్ని స్టేషన్లకు సేవలు విస్తరించేందుకు అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. రానున్న కొన్ని వారాల్లో మరో 59 స్టేషన్లలో ఈ సేవలను స్విగ్గీ ప్రారంభించనుంది.

# ఎన్నికల వేళ జగన్ శంకుస్థాపనలు హడావిడి : కొణతాల



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): నిర్మూలనే గాని నిర్మాణాలు తెలియని జగన్ మోహన్ రెడ్డికి అభివృద్ధి చేత కాదని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం తెలుగుదేశం ప్రభుత్వం ప్రజా వేదికను నిర్మిస్తే దాని ధ్వంసంతో తన పరిపాలనకు శ్రీకారం చుట్టారని 57 నెలల కాలంలో శంకుస్థాపనలు జ్ఞాపకం రాలేదని, ఎన్నికల సమీపిస్తున్న వేళ కోట్లాది రూపాయలకు శంకుస్థాపనలు చేయడం చూస్తుంటే ప్రజలను మరోసారి మోసం చేయడానికి జగన్ రెడ్డి సిద్ధమయ్యారని జగన్ విన్యాసాలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు వైసీపీ ప్రభుత్వం పై విమర్శనాస్త్రాలు సంధించారు. కక్ష సాధింపు చర్యకు పర్యావరణం పరిరక్షణ ముసుగేసి, జగన్ చేసిన వ్యాఖ్యలు మాట తప్పడం మడం తిప్పడంలో ఆయన రికార్డు తిరుగు లేదని చెప్పడానికి రుజువులు. ముఖ్యమంత్రి స్థానంలో ఉండి పర్యావరణం పరిరక్షణకు సంబంధించిన సమస్త చట్టాన్ని మనమే ఉల్లంఘిస్తే రేపు ఎవరైనా తప్పు చేస్తే వాళ్లకు బుద్ధి చెప్పే నైతికత ముఖ్యమంత్రికి ఉంటుందా అని వెంకటరావు జగన్ని జగన్ ని ప్రశ్నించారు. ఋషికొండ కొండకు బోడిగుండు చేసి, సభలు,సమావేశాలకు రోడ్డు పక్కన చెట్లు నరికి వేస్తూ జగన్ నేడు చేస్తున్న పనులు, ఒక సామెతకు గుర్తుకొస్తుందని కోడలికి చెప్పి అత్త తెడ్డు నాకి నట్టుందని కోర్టుల కళ్ళకు గంతలు కట్టి 450 కోట్లు సీఎం క్యాంప్ కార్యాలయం పేరిట రాజ ప్రసాదం నిర్మించడం మితిమీరిన అహంకారానికి పరాకాష్ట. రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం లేక అప్పులు చేసి పబ్బం గడుపుకుంటున్నా జగన్ రెడ్డి ప్రభుత్వం మింగ మెతుకు లేదు గాని ముఖ్యమంత్రి మీసాలకు సంపంగి నూనె కోసం వందల కోట్లు వెదజల్లడం రాష్ట్ర ప్రజల తలరాత అని వెంకటరావు అన్నారు. నిన్న సెక్రటేరియట్ తాకట్టు పెట్టి 350 కోట్లు అప్పు తెచ్చారని, ఈరోజు కాకినాడ పోర్టు భూములు సుమారు 350 ఎకరాలు తాకట్టు పెట్టి 2022 లోనే 1500 కోట్ల అప్పు తీసుకురాగా... మరో 500 ఎకరాలు తాకట్టు పెట్టి అప్పు తేవడానికి రంగం సిద్ధం చేశారని, ఈ 5 ఏళ్ల కాలంలో...

ఒక్క విశాఖలోనే 128.7 ఎకరాలు తాకట్టు పెట్టి 25 వేలకోట్ల అప్పు తెచ్చారని, ఆంధ్రుల ఖర్మ ఏంటంటే 9 వ తరగతి చదివిన కొడాలి నాని అప్పుల గురించి చెబుతుంటే వినాల్సి రావడం, ప్రభుత్వం అప్పులు చెయ్యకూడదు అనే రూలు రాజ్యాంగంలో లేదని మొండిగా వాదనలు చేయడం కొడాలి నాని పేర్ని నాని అంబటి రాంబాబు రోజా లాంటి వైసిపి వారికే చెల్లిందని వెంకటరావు ఎద్దేవా చేశారు. విలేకరుల సమావేశంలో కుప్పిలి జగన్ దాడి జగన్నాథరావు పెంటకోట వరప్రసాద్ డొంక దుర్గునాయుడు ఇల్లపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష ద్వారా పేదలకు అత్యుత్తమ వైద్యం



యలమంచిలి, (విశాఖ సమాచారమ్): ప్రస్తుతం జీవనశైలి మార్పులతో దీర్ఘకాలిక వ్యాధులు పెరుగుతున్నాయి. ఇలాంటి తరుణంలో ముందుగానే వాటిని గుర్తించి సరైన వైద్య సహాయం ఉచితంగా అందిస్తే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం దేశానికే ఆదర్శమని జెడ్పీటీసీ సేనాపతి సంధ్యారాణి రాము అన్నారు. మంగళవారం నాడు మండలంలో ఏటికొప్పాక గ్రామ సచివాలయ పరిధిలో ఎంపిడిఓ అప్పలనాయుడు, వైసిపి సీనియర్ నాయకులు సేనాపతి రాము,ఎ ఈ దేవి ప్రసాద్ లు జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సేనాపతి రాము మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి కుటుంబం దగ్గరకు వైద్యులను,ఆరోగ్య కార్యకర్తలను పంపించడం గొప్ప విషయం' అంటూ కొనియాడారు.బేస్ లైన్ ఆరోగ్య పరీక్షలతో పాటు హెల్త్ స్క్రీనింగ్ రికార్డులను డిజిటలైజ్ చేయడం ద్వారా పేదల ఆరోగ్యంపై శ్రద్ధకు శ్రీకారం చుట్టారు.తెలుగునాట మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ఆరోగ్యశ్రీ రూపంలో, ఇప్పుడు సీఎం వైఎస్ జగన్ నాయకత్వంలో 'ఆరోగ్య సురక్ష' ద్వారా అధ్వానంగా ఉన్న ప్రజారోగ్య వ్యవస్థకు జీవం పోశారు.ఈ కార్యక్రమంలో ఈ పార్టీ అధ్యక్షులు కరణం రవి, సీనియర్ నాయకులు వీసం బంగారు బాబు, సెక్రటరీ సత్యనారాయణ, ఏ. ఈ. దేవి ప్రసాద్ . స్కూల్ చైర్మన్లు దేవరపల్లి రమణ, మొల్లేటి ప్రసాద్, కన్వీనర్లు దిమిలి రమణబాబు,గొంతు మూర్తి నాగబాబు, కుమారి,నాయకులు కొత్వాల బండియ్య, నగిరెడ్డి సత్యనారాయణ, కాండ్రకోట నాగరాజు,అన్నం వెంకీ నాయుడు,వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రహసారథులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ప్రియాంక దండి నియామకం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మంగళవారం హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను ప్రియాంక దండి ఆయన అధికారిక నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రియాంక మాట్లాడుతూ నన్ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించినందుకు జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర ఇంచార్జ్ మాణికం ఠాగూర్,మాజీ పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు,శైలజనాథ్ ప్రస్తుత పీసీసీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి,మీడియా ఇంచార్జ్ తులసి రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేష్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నా నియామకానికి సహకరించిన నగర డీసీసీ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు ఆమె కృతజ్ఞతలు తెలియజేసారు. పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే దేశాభివృద్ధి జరుగుతుందని ఆమె అన్నారు.

# వ్యాధిగ్రస్తులకు చేయూత



చింతపల్లి, (విశాఖ సమాచారమ్): దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు చేయూత వారియర్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతినెల "ఆర్థిక చేయూత" అందించడం జరుగుతుందని ట్రస్ట్ చైర్మన్ దూనబోయిన రమణ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ స్థానిక సాయినగర్ వీధికి చెందిన కిల్లో చంద్ర మోహన్, అంబేద్కర్ కోలనికి చెందిన గంటెడ చంటి బాబులు గత కొన్నేళ్లుగా దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో సతమతమవుతూ కుటుంబ పోషణ భారం కావడంతో ఇబ్బంది పడుతున్న ఆ ఇరువురు కుటుంబాలకు ప్రతినెలా దాతల సహాయ, సహకారాలతో ఒక్కొక్కరికి 1000 రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు చిందాడ జయలక్ష్మి, కటారి సత్యనారాయణ, సాగిన జగన్, కిముడు బిలాస్కర్, కొమ్మర్తి సాయి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 7న అనకాపల్లి లో జరుగు సీఎం సభను విజయవంతం చేయాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మరియు జీవీఎంసీ లో వైసిపి అనకాపల్లి నియోజకవర్గం సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, ఆర్పీల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈనెల 7వ న జరగనున్న సీఎం జగన్మోహన్ రెడ్డి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ బోర్డు చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్ గారు, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు గారు, కసింకోట జడ్పిటిసి దంతులూరి శ్రీధర్ రాజు గారు,అనకాపల్లి మండల పార్టీ అధ్యక్షులు పెద్దిశెట్టి గోవింద్ గారు, అనకాపల్లి పట్టణ పార్టీ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు గారు, కార్పొరేటర్లు కొణతాల నీలిమ భాస్కర్ రావు గారు, పీలా లక్ష్మి సౌజన్య రాంబాబు, జాజుల లక్ష్మి ప్రసన్న రమేష్, 84 వార్డు వైసిపి ఇంచార్జ్ కోరుకొండ రాఘవ, అనకాపల్లి పట్టణ, మండల ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అనకాపల్లి మండలం శంకరం గ్రామంలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ పరదేశమ్మ అమ్మవారి పండుగ మహోత్సవం సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఆధునీకరించిన హాస్టల్ భవనం ప్రారంభం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో నూతనంగా ఆధునీకరించిన విద్యార్థినుల హాస్టల్‌ని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి విద్యార్థులతో కలసి ప్రారంభింపచేశారు. మంగళవారం ఉదయం హాస్టల్ ప్రాంగణాన్ని ప్రారంభించి, అనంతరం విద్యార్థులతో ఆత్మీయ సమావేశం అయ్యారు. ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థినుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో నూతనంగా ఒక భవనాన్ని విద్యార్థినుల హాస్టల్‌గా తీర్చిదిద్దారు. హాస్టల్ చుట్టూ ప్రహరీ, హాస్టల్‌కు మరమ్మత్తులు, టాయిలెట్స్, గదుల్లో అవసరమైన మార్పులను పూర్తిచేసి సుందరంగా తీర్చిదిద్దారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య జి.శశిభూషణ రావు, ఎస్.కె భట్టి, చీఫ్ వార్డెన్ దుర్గరాణి, ఆచార్య టి.శోభశ్రీ, ఆచార్య కె.విశ్వేశ్వర రావు, ఆచార్య టి.షారోన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే లక్ష్యాలను సాధించగలం పద్మనాభం ఎంపీపీ



పద్మనాభం, (విశాఖ సమాచారమ్): పద్మనాభం మండలం మద్ది గ్రామ జడ్పీహెచ్ఎస్ లో జరిగిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభలో పద్మనాభ ఎంపీపీ కే రాంబాబు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్యసాధనతో ప్రణాళిక బద్ధంగా చదివితే మనం అనుకున్న గమ్యాలను చేరుతామని కావున ప్రతి విద్యార్థి లక్ష్య సాధనలో ముందుండాలని తెలిపారు అప్పుడే మంచి భవిష్యత్తు ఉంటుందని సమాజంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయని ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పలు రకాల సాంస్కృతిక విన్యాసాలను ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాబూలాల్ మండల వైసిపి ఉపాధ్యక్షులు బి.సత్యనారాయణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంతి ప్రసూన ఆసరా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు రెడ్డిపల్లి జగదీష్ బాబు మాజీ ఎంపీటీసీ సభ్యులు బి శ్రీనివాసరావు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# అది సీఎం జగన్ పగటి కలే: అచ్చెన్నాయుడు

వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో గెలిచి విశాఖ నుంచి సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తానని, ఇక్కడే ఉంటానని ముఖ్యమంత్రి జగన్ తాజాగా చేసిన వ్యాఖ్యలపై టీడీపీ ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వ్యంగ్యంగా స్పందించారు. అది సీఎం జగన్ పగటి కలేనని ఎద్దేవా చేశారు. ఆయనకు విశాఖపై వున్నది కపటప్రేమేనని మండిపడ్డారు. జగన్ ఐదేళ్ల పాలనలో ఏకంగా రూ.40వేల కోట్ల భూదోపిడీ జరిగిందని విమర్శించారు. ఇప్పటికే రిషికొండ పరిధిలోని ఐటీ సెజ్ నుంచి 14 కంపెనీలు తరలిపోయాయని గుర్తు చేశారు. అంతేగాక జగన్ విధ్వంస పాలనలో రూ.లక్షల కోట్ల పెట్టుబడులు వెళ్లిపోయాయని దుయ్యబట్టారు.


Sugar Free Fitearly | నడివయస్కులకు దివ్య శక్తి ఫిట్ ఎర్లీ | थकावट से सत्वर उपसमन फिट एर्ली

వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?

మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?

దిగులు చెందకండి.

"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.

సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ

తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ట వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం



ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com

HERBINDO LABS PRIVATE LIMITED ®
HEALTH AND HAPPINESS
Compli

HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

# విశాఖలో రాష్ట్ర ముఖ్యమంత్రికి ఘన స్వాగతం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రెండు వేర్వేరు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు మంగళవారం విశాఖపట్టణం విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఘన స్వాగతం లభించింది. ఉదయం 10:27 గంటలకు తాడేపల్లి నుంచి విశాఖ విమానాశ్రయం చేరుకొని అక్కడ నుంచి మధురవాడ ఐటీ హిల్స్ వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు హెలికాప్టర్ ద్వారా చేరుకున్నారు. ఈ క్రమంలో విశాఖ విమానాశ్రయం వద్ద, హెలిప్యాడ్ వద్ద అధికారులు, రాజకీయ ప్రముఖులు పుష్పగుచ్ఛాలు అందజేసి ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు.

విశాఖపట్టణం విమానాశ్రయం వద్ద ఇంఛార్జి మంత్రి విడదల రజని, ఎంపి ఎం.వి.వి. సత్యనారాయణ, విప్ కరణం ధర్మశ్రీ, మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున, వి.ఎం.ఆర్. డి. ఎ. ఛైర్మన్ సనపల చంద్రమౌళి, డీసీసీబి ఛైర్మన్ కోలా గురువులు, డీసీపీ సత్తిబాబు తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.

అనంతరం ముఖ్యమంత్రి 10:36 గంటలకు బయలుదేరి హెలికాప్టర్ ద్వారా మధురవాడ ఐటీ హిల్స్ లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకున్నారు. హెలిప్యాడ్ వద్ద పలువురు నేతలు, అధికారులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి అక్కడ నుంచి 10:52 గంటలకు కాన్వాయ్ ద్వారా రాడిస్సన్ బ్లూ రిసార్ట్ వద్దకు చేరుకున్నారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని ఉన్నారు.



# పరిశోధనా కేంద్రాల హోదాను డైట్(ఏ)కి మూడేళ్లపాటు పొడిగించిన జేఎన్టీయూ జివి

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ గురజాడ విజయనగరం నుండి అనకాపల్లిలోని ,దాడీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ అటానమస్ డైట్ (ఎ) యొక్క కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ మరియు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాలు పరిశోధనా కేంద్రాల పొడిగింపు లేఖలను అందుకున్నాయి.

జే ఎన్ టి యు జి వి వైస్ ఛాన్సలర్ ఆఫీసర్ కె.వెంకట సుబ్బయ్య, , ప్రొఫెసర్ జి.జయ సుమ రిజిస్ట్రార్, ప్రొఫెసర్ కె.బాబులు డైరెక్టర్ ఆర్ అండ్ డి, జేఎన్టీయూ జి వి నుండి పొడిగింపు లేఖలను డైట్ అధికారికంగా అందుకుంది.

డైట్ ప్రారంభించినప్పటి నుండి పరిశోధనకు నిరంతర ప్రోత్సాహం ఫలితంగా ఈ ప్రత్యేక విజయాన్ని అందుకున్న కొన్ని ప్రైవేట్ ఇంజనీరింగ్ ఇన్‌స్టిట్యూట్‌లలో ఒకటి. ఇది జై ఎన్ టి యు-జీవి ద్వారా కేటాయించబడిన పరిశోధనా స్కాలర్‌లకు మార్గనిర్దేశం చేయడానికి సంస్థ యొక్క డాక్టరేట్‌లకు అవకాశం ఇస్తుంది.

ఈ సందర్భంగా డైట్ చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ డైట్ తన విద్యార్థులను మరియు అధ్యాపకులను మన సమాజ పురోగతికి సహాయపడే పరిశోధన మరియు అభివృద్ధి వైపు ప్రేరేపించడం ద్వారా వారి సర్వతోముఖాభివృద్ధిని ఎల్లప్పుడూ ఆలోచిస్తుందని అన్నారు. విద్యార్థులు మరియు అధ్యాపకులందరికీ పరిశోధనా ప్రవృత్తిని పెంపొందించడానికి డైట్ తరచుగా వర్క్‌షాప్‌లు, సెమినార్‌లు & ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లను నిర్వహిస్తుందని ఆయన అన్నారు. డైట్ లోని ఫ్యాకల్టీ సభ్యులు తమ వాటాదారుల ప్రయోజనాల కోసం తమ బోధన-అభ్యాసం మరియు పరిశోధన-అభివృద్ధి సౌకర్యాలను మెరుగుపరచడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని మరియు అందుబాటులో ఉన్న వనరులను ఎలా ఉపయోగించాలో బాగా తెలుసునని ఆయన తెలిపారు.

ప్రిన్సిపాల్ డా. ఆర్.వైకుంఠ రావు, ఈ విజయానికి సిఎస్సి అండ్ ఈసీఈ విభాగాలలోని స్కాలర్‌ల డాక్టరేట్‌లు మరియు సీనియర్ రీసెర్చ్ స్కాలర్‌లు మరియు డైట్ మేనేజ్‌మెంట్ ఏర్పాటు చేసిన అమూల్యమైన పరిశోధనా సదుపాయాలు కారణమని పేర్కొన్నారు.ఈ పరిశోధనా కేంద్రాలు వినూత్నమైన మరియు బహుళ-క్రమశిక్షణా పరిశోధన అవసరాలను తీర్చగలవని కూడా ఆయన పేర్కొన్నారు.రీసెర్చ్ సెంటర్ల విస్తరణ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ & ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ రంగంలో నిర్మాణాత్మక పరిశోధనలకు మార్గం తెరుస్తుందని మరియు యువ పరిశోధకులకు ప్రయోజనం చేకూరుస్తుందని డైట్ యొక్క ఆర్ అండ్ డి ప్రొఫెసర్ మరియు కన్వీనర్ డాక్టర్ కె.సుజాత అభిప్రాయపడ్డారు.జెఎన్టియు జీవి ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ డైట్ అందించే ఆర్ అండ్ డి సౌకర్యాలను పరిశీలించిందని మరియు పూర్తి సమయం పరిశోధనా కేంద్రాలను విస్తరించిందని మరియు సీనియర్ మార్గదర్శకత్వంలో అధ్యాపకులు తమ పరిశోధనలు చేయడానికి ఇది ఒక అవకాశం అని డాక్టర్ పూర్ణ ప్రియ హెచ్ ఓ డి ఈసీఈ తెలియజేశారు. విభాగాలలో డాక్టరేట్లు మరియు నిర్వహణ అందించిన పరిశోధన నిబంధనలను ఉపయోగించుకోండి.

ఇన్‌స్టిట్యూట్ ప్రాంగణంలో అందజేస్తున్న సౌకర్యాలను వినియోగించుకుంటూ చాలా మంది విద్యార్థులు చెప్పుకోదగ్గ కృషి చేస్తున్నారని అసోసియేట్ డీన్ ఆర్ అండ్ డి డాక్టర్ ఎ. నళినీ కుమారి తెలియజేశారు.

పరిశోధనా కేంద్రాన్ని విస్తరించడం పట్ల అధ్యాపకులు మరియు విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు మరియు ఉత్పాదక పరిశోధనలు చేస్తామని హామీ ఇచ్చారు.



# జీఎస్ఎన్ రాజుకు అచ్యుతరామ రాజు పురస్కారం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ సాహితీవేత్త, సీనియర్ న్యాయవాది కళాప్రపూర్ణ డా. గణపతి రాజు అచ్యుత రామ రాజు శత జయంతోత్సవాలు మంగళవారం ఉదయం విశాఖ పౌర గ్రంథాలయంలో వారి కుమార్తె పెన్మత్స లలితా వాశిష్ట ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సెంచూరియన్ విశ్వ విద్యాలయ ఛాన్సలర్ జిఎస్ఎన్ రాజు ను జీవిత సాఫల్య పురస్కారంతో ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథిగా నాగార్జున విశ్వ విద్యాలయ మాజీ ఉప కులపతి వి. బాల మోహన్ దాసుపాల్గొని లలిత వాశిష్ట రాసిన చిరు జల్లు కథల సంపుటి ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా రచయితలు భాగవతుల కృష్ణారావు, మీగడ రామలింగ స్వామి, డీపీ సూర్యారావు, మల్లా ప్రగడ రామారావు, భళ్ళమూడి రామ్మూర్తి, సత్యవాడా సోదరీ మణులను ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా రచయిత డీపీ అప్పారావు అచ్యుతరాజు వేష దారణతో ఏక పాత్రాభినయం చేసి అందర్నీ ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ద్విభాష్యం రాజేశ్వరరావు, ఫోర్.ఎస్ రాజు, మస్తాన్ రెడ్డి తదితరులు గణపతి రాజు అచ్యుతరామరాజు సకల కళా రంగానికి చేసిన సేవల్ని కొనియాడారు.

# నేడు మిచౌంగ్ తుఫాను నష్టపరిహారం నగదు జమ



**రాంబిల్లి, (విశాఖ సమాచారమ్):** గత సంవత్సరం డిసెంబర్ నెలలో మిచౌంగ్ తుఫాను కారణంగా పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం విడుదల చేసింది. ఈ నిధులను జిల్లాల వారీగా వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులకు పంపించి, నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేయాలని ఆదేశించింది.అయితే మిచౌంగ్ ప్రభావంతో కురిసిన వర్షాలతో వరి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిన సంగతి తెలిసిందే.ఈ మేరకు రాంబిల్లి మండల వ్యాప్తంగా 1700 ఎకరాల్లో దెబ్బతిన్న పంటలకు గాను 2150 మంది రైతులకు రూ.1.04,12,928లను నేడు వారి ఖాతాలలో జమ చేయనున్నట్లు మండల వ్యవసాయాధికారి సి.సుమంత తెలిపారు.

# పెట్రోలియం యూనివర్శిటీలో ప్రీమియర్ లీగ్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈనెల 2,3 తేదీల్లో ప్రీమియర్ లీగ్‌కు 8 టీములు పాల్గొనడం జరిగింది. ఎలైట్ అండ్ మాంక్ లెవెన్ మధ్య క్రికెట్ జరిగింది. దీనిలో డా. మాంక్ లెవెన్ విజయం సాధించింది. బెస్ట్ బ్యాట్స్‌మెన్ రోహిత్ ఎన్నికయ్యాడు. దీనికి ప్రొఫెసర్ డా. సాలీ వాహెన్, రిజిస్ట్రర్ డా. త్రివేది, డైరెక్టర్ డా. మురళీకృష్ణ, డీన్ ఆఫ్ ది స్టూడెంట్స్ ఎఫైర్స్ డా. పీవీ రావు, అలాగే స్పోర్ట్స్ ఇన్‌ఛార్జ్ డా. రామునాయుడు, డా. షారోన్ మరియు స్పోర్ట్స్ ఆఫీసర్ డా. జి.వెంకటేష్, క్రీడాకారులను అభినందించారు. ఇందులో అధ్యాపకుల తరపున కెప్టెన్‌గా అపరై కెప్టెన్ కింద వ్యవహరించారు. నాన్ టీచింగ్ తరపున దీనికి రాంబాబు కెప్టెన్ కింద వ్యవహరించారు.

# వి-కన్వెన్షన్ హాలులో భవిత కార్యక్రమం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్టణంలోని వి-కన్వెన్షన్ హాలులో మంగళవారం జరిగిన భవిత కార్యక్రమంలో భాగంగా ఏపీ స్కిల్ డెవలప్మెంట్ ద్వారా శిక్షణ పొంది ప్రయివేటు రంగాల్లో ఉపాధి పొందిన యువత తమ అభిప్రాయాలను వెల్లడించారు.

విద్యా దీవెన, వసతి దీవెనల సాయంతోనే చదువుకున్నాం : దీపిక, గ్రాడ్యుయేట్ ఇంజనీర్ ట్రైనీ, రాయల్ ఎన్ఫీల్డ్ మోటర్ కంపెనీ, చెన్నై.

మాది విశాఖపట్నం జిల్లా పెదగంట్యాడ. నేను మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చాను. మా నాన్న ఫోర్క్ లిఫ్ట్ ఆపరేటర్. అమ్మ గృహిణి. నాకు ఒక సోదరి కూడా ఉంది. మేం ఇద్దరం జగనన్న ప్రభుత్వం ఇచ్చిన విద్యాదీవెన, వసతి దీవెన పథకాల ద్వారా లబ్ధిపొంది చదువుకున్నాం. నేను నా గ్రాడ్యుయేషన్ పూర్తయిన తర్వాత ఆటోమేషన్ రంగంలో స్థిరపడాలని భావించాను. సీడాప్ ద్వారా స్కిల్ కాలేజ్లో జాబ్ ఓరియెంటెడ్ కోర్సు నేర్చుకున్నాను. మాకు అక్కడ మంచి శిక్షణ ఇచ్చారు. మాకు టెక్నికల్ స్కిల్స్తో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ కూడా నేర్పించారు. అనేక ప్రముఖ కంపెనీలు క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించాయి. నేను రెండు కంపెనీలలో మంచి ప్యాకేజ్కు ఎంపికయ్యాను. రాయల్ ఎన్ఫీల్డ్ కంపెనీలో నాలుగు రౌండ్ల ఇంటర్వ్యూ జరిగింది. ఇక్కడ తీసుకున్న శిక్షణ వల్ల ఆ కంపెనీలో గ్రాడ్యుయేట్ ఇంజనీర్ ట్రైనీగా సెలక్ట్ అయ్యాను. మా బ్యాచ్లో అనేక మంది వివిధ కంపెనీలకు సెలక్ట్ అయ్యారు. నాకు ఈ అవకాశం ఇచ్చిన సీఎం గారికి, ఏపీ ప్రభుత్వానికి, స్కిల్ డెవలప్మెంట్కు, సీడాప్కు అందరికీ కృతజ్ఞతలు.

**రూ.7.2 లక్షల ప్యాకేజీ తీసుకుంటున్నాను.**

**భార్గవ్, ఎగ్జిక్యూటివ్ వన్, ఏషియన్ పెయింట్స్, విశాఖపట్నం.**

నేను మెకానికల్ ఇంజనీరింగ్ డిప్లొమా పూర్తి చేశాను. అప్పుడు ఏపీఎస్ఎస్డీసీ స్కిల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ లో 45 రోజులు శిక్షణ తీసుకున్నాను. ఆ శిక్షణలో నేను చాలా నేర్చుకున్నాను. మెషిన్ ఆపరేటింగ్, సాఫ్ట్స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్పారు. ఆ తర్వాత 2021లో ఏషియన్ పెయింట్స్ వారి ఇంటర్వ్యూకు హాజరయ్యాను. అందులో నేను ఎగ్జిక్యూటివ్ ట్రైనీగా ఏడాదికి రూ.5 లక్షల ప్యాకేజ్లో సెలక్ట్ అయ్యాను. ఇప్పుడు నేను ఎగ్జిక్యూటివ్ వన్గా ఏడాదికి రూ.7.2 లక్షలు ప్యాకేజ్ తీసుకుంటున్నాను. మా కుటుంబానికి నేను ఇప్పుడు చాలా ఆసరగా ఉన్నాను. ఈ విధమైన శిక్షణ ఇచ్చిన ఏపీ ప్రభుత్వానికి, సీఎం గారికి నా కృతజ్ఞతలు. ఏపీ రోల్మోడల్ స్టేట్గా ఉందని నేను నమ్ముతున్నాను. నాలాగా మరింత మంది యువత ఉపాధి, ఉద్యోగావకాశాలు పొందుతారని కోరుకుంటున్నాను.


## మోహన వెంకట రెస్ట్ హోమ్స్ (రి)

**ప్రశాంతినగర్, తిరుపతి: ఫోన్ : 9393932718**

మీరు ప్రతీఏటా తిరుపతి-తిరుమల పుణ్యక్షేత్రంలోని శ్రీవేంకటేశ్వర, పద్మావతి అమ్మవార్ల దర్శనం ఇష్టంగా చేసుకుంటూ ఉంటారు. రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల కారణంగా ఇప్పుడు తిరుపతిలో గాని, తిరుమలలో గాని వసతి చాలా కష్టమవుతోంది.

ఇలాంటి సమస్యకు పరిష్కారంగా తిరుపతిలో (బస్టాండ్ రైల్వేస్టేషన్‌లకు కేవలం 8.5 కి.మి. దూరంలో) ప్రకృతి వనరులతో 14 ఎకరాల స్థలంలో ప్రశాంతినగర్ నిర్మాణంలో ఉంది.

అనేక అధునాతన సౌకర్యాలతో సుమారు 500 స్టూడియో అపార్ట్‌మెంట్లు మీకు అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పటికే 40 అపార్ట్‌మెంట్లతో ఒక బ్లాక్ సిద్ధంగా ఉంది. 24X7 రవాణాసౌకర్యం కూడా యాజమాన్యం కల్పించింది.

సంవత్సరానికి 5 రోజులు ఈ సుఖప్రదమైన ఆవాసం పొందడానికి మీకు ఇప్పుడు చక్కని అవకాశం లభిస్తోంది. కేవలం ఒక లక్షరూపాయలు (+ 18శాతం జీఎస్టీ చెల్లించి) ఒక సింగిల్ బెడ్ అపార్ట్‌మెంట్‌ను మీరు ఒక సంవత్సరంలో 5 రోజులు చొప్పున 12 ఏళ్ల పాటు వినియోగించుకోవచ్చును.

లభించే సదుపాయాలు : ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ సదుపాయం. 24X7 రవాణా సౌకర్యం. మీరు స్వయంగా కూడా వాహనాలు నడపవచ్చు. (2,4 వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు) 24X7 క్లినిక్, గదిలో ఫ్రిజ్, మంచం, పరుపు, ఏసీ, సోఫా, టేబుల్, ఎల్‌పీజీ స్టౌ, గిన్నెలతో సహా కిచెన్.

పూర్తి శాఖాహార భోజన, ఫలహారశాల, అన్నిరకాల వస్తుసామాగ్రి దుకాణములు, వాకింగ్ ట్రాక్, ఈతకొలను, ఔషధ మొక్కలతో కూడిన వనసంపదల ఉద్యానవనం. అహ్లాదకరమైన ఆధ్యాత్మిక సంగీతభరిత వాతావరణం, ఉచిత వైఫై లభిస్తాయి.

**24×7 రక్షణ, లాండ్రీ, ఇతర సేవలు లభిస్తాయి.**

**వివరములకు సంప్రదించండి.**

**9393949345, 8247526179**


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676